VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం 14.08.2026
సంపుటి : 09 సంచిక : 66 , పేజీలు : 12 , వెలరూ . 5/-

తెలుగు దిన పత్రిక

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



గౌరవ ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా
మహాత్మా జ్యోతిబాపూలే -
సావిత్రిబాయిపూలే గార్ల
విగ్రహావిష్కరణ కార్యక్రమం



# కూకట్ పల్లి అభివృద్ధికి కట్టుబడి...

**(మొదటి పేజీ తరువాయి)**

గతంలో ప్రతిపక్షంలో ఉండగా నిధులు మంజూరు కాక అభివృద్ధి చేయలేకపోయినా, ఇప్పుడు కూకట్ పల్లిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకునే పూర్తి అవకాశం ఉందని తెలిపారు. నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలని మంత్రి శ్రీధర్ బాబును ఆదేశించినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో 3 కోట్ల 28 లక్షల మందికి సన్నబియ్యం, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచేలా ఇందిరమ్మ చీరలు, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.65 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళలను బస్సు యజమానులుగా, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వాహకులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో స్టాళ్లు కేటాయించినట్లు చెప్పారు. 22ఏ (22A) భూముల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సొంత భూములు కోల్పోకుండా చూసే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియాలో కొందరు చేసే అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు.పదేళ్ల గత పాలనకు, తమ రెండేళ్ల ప్రజా పాలనకు తేడాను ప్రజలు బేరీజు వేసుకోవాలని సీఎం కోరారు. తనకు వయసు, ఓపికతో పాటు ప్రజలకు మంచి చేయాలన్న బలమైన సంకల్పం ఉందని ఉద్ఘాటించారు."తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నాం. కుటిల బుద్ధితో క్షుద్ర పూజలు చేసే వారికి అది తిరిగి వారినే అష్ట దిగ్బంధనం చేస్తుంది. ప్రజలు అండగా ఉంటే మరిన్ని సంక్షేమ ఫలాలు అందించి అభివృద్ధి చేసి చూపిస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# "ఎవరెవరో భారత్‌కు కోట్లు పంపించడానికి 'ఇండియా ఏమీ బనానా రిపబ్లిక్ కాదు' - కిరణ్ రిజిజు!

**(మొదటి పేజీ తరువాయి)**

మరోవైపు, ఆరోగ్యం, విద్య రంగాలలో మంచి సేవలు అందిస్తున్న NGOలను, మైనారిటీలను మీరు ఈ బిల్లు ద్వారా టార్గెట్ చేస్తున్నారు. ఇది కాంగ్రెస్‌కు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు" – కేసీ వేణుగోపాల్.ఎఫ్.సి.ఆర్.ఎ (FCRA) సవరణ బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయగా...ఎవరు పడితే వారు భారత్‌కు కోట్లు పంపించడానికి 'ఇండియా ఏమీ బనానా రిపబ్లిక్ కాదు' అని కిరణ్ రిజిజు తీవ్రంగా తిప్పికొట్టారు.విదేశాల నుంచి వచ్చే నిధులను ఖర్చు చేయడానికి దేశంలో నిర్దిష్టమైన చట్టాలు, నిబంధనలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.అంతేకాకుండా, RSS విదేశీ డబ్బుతో నడవడం లేదు... స్వయంసేవకులు ఇచ్చే విరాళాలతోనే RSS పనిచేస్తోంది!అని ఆయన ఘాటుగా సమాధానమిచ్చారు. చివరకు ఈ బిల్లును జేపీసీ (JPC) పరిశీలనకు పంపించారు...

# 73 లక్షల ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ అప్రమత్తం...

**(మొదటి పేజీ తరువాయి)**

**నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**

భవిష్యత్ ఎన్నికల్లో ఓటు హక్కు కీలకమవుతుందని, ప్రస్తుత ఓటర్ల జాబితాలో జరిగే ప్రతి మార్పును పార్టీ శ్రేణులు నిశితంగా పరిశీలించాలని సమావేశంలో ఆదేశాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.పార్టీ బాధ్యతలు అప్పగించిన కోఆర్డినేటర్లు, బీఎల్ఏలు సమర్థంగా పనిచేయకపోతే వారిని మార్చి, చురుకుగా పనిచేసే కొత్తవారిని నియమించాలని సూచించారు.ఇంచార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటర్ల జాబితా విషయంలో పార్టీ శ్రేణుల నిర్లక్ష్యం భవిష్యత్‌లో తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చని మీనాక్షి నటరాజన్ హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం

- **కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయాను ఆహ్వానించిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖమంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీసీ & ఎండీ సోనిబాలాదేవి**

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 13:**

తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానించింది.ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీసీ & ఎండీ సోనిబాలాదేవి న్యూఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి తెలంగాణను దేశ క్రీడా పటంలో మరింత బలమైన రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.ఖైలో ఇండియా కార్యక్రమ నిర్వహణ కోసం తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను మంత్రి వాకిటి శ్రీహరి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.



# సభలో తొలిసారి వందేమాతరం ఆరు చరణాల...

**(మొదటి పేజీ తరువాయి)**





గురువారం రోజున లోక్‌సభ ప్రారంభమైన తర్వాత సభ్యులంతా కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌తోపాటు సభ్యులంతా హాజరయ్యారు. జాతీయ గేయంలోని ఆరు చరణాలను పూర్తిగా ఆలపించిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో వర్షాకాల సమావేశాలు ముగిసినట్లు అయింది.వందే మాతరం గేయాన్ని చట్టపరంగా రక్షణ కల్పించే శాసనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేసిన కొన్ని రోజులకే లోక్‌సభలో ఈ పరిణామం చోటు చేసుకుంది. జాతీయ గేయాన్ని ఆలపించడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా నిరోధించడం శిక్షార్హమైన నేరమని ఈ చట్టం స్పష్టం చేస్తోంది. తద్వారా దీనికి జాతీయ గీతం 'జనగణమన'తో సమానమైన చట్టపరమైన హోదా లభించినట్లైంది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాకావిష్కరణ, గవర్నర్ల ప్రసంగం వంటి సందర్భాల్లో వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలని జనవరి 28వ తేదీన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీన ప్రారంభమై.. ఆగస్టు 13వ తేదీతో ముగిశాయి. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్రం విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు విద్యావ్యవస్థలో సంస్కరణలను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళన చేపట్టింది. జులై 20వ తేదీన వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆ రోజు చలో పార్లమెంట్ యాత్రకు సీజేపీ పిలుపునిచ్చింది. ఈ ఘటనతో చోటు చేసుకున్న తీవ్ర పరిణామాలతో మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.అదే విధంగా పార్లమెంట్ సమావేశాల్లో యాంటీ పేపర్ లీక్ బిల్లుతోపాటు పలు బిల్లులు ఆమోదం పొందాయి. అయితే.. ఢిల్లీలో యువతపై జరిగిన లాఠీఛార్జ్‌కు ఎవరు ఆదేశాలు ఇచ్చారో సభలో ప్రకటన చేయాలంటూ కేంద్రాన్ని ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో సభలో దాదాపుగా వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఈ రోజు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

# హిందూ ముస్లింలు రెండు కళ్లు అని మాటల్లో కాదు.. చేతల్లో చూపించారు సోనియా గాంధీ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ " కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హిందూ ముస్లింలు రెండు కళ్లు అని మాటల్లో కాదు.. చేతల్లో చూపించారు సోనియా గాంధీ

మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

తెలంగాణలో అధికారంలోకి వస్తే మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తామని అమిత్ షా అన్నారు

తెలంగాణలో కాదు ముందు గుజరాత్ లో తొలగించి చూపించాలని ఆనాడు మేం సవాల్ విసిరాం

మా ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్ పటిష్టంగా అమలు చేసింది

మైనారిటీ యువత గ్రూప్ 1, గ్రూప్ 2 లలో ఉద్యోగాలు సాధించారు.

మా ప్రభుత్వంలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాం

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో మైనారిటీ నుంచి సభ్యుడిగా నియమించాం

కొందరు గ్రూప్స్ ఉద్యోగాలపై కోర్టుకు వెళ్లి ఆదుకోవాలని చూసినా.. సుప్రీం కోర్టు వరకు వెళ్లి ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం

ఎవరూ అడగకపోయినా మైనారిటీలకు దక్కాల్సిన స్థానాన్ని వారికి కల్పించాం

అజారుద్దీన్ ను మంత్రి పదవి ఇచ్చాం ...

నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం కల్పించాం..

రూ. 3 కోట్లు నగదు బహుమతి అందించాం

మహమ్మద్ సిరాజుద్దీన్ కోసం నిబంధనలు సవరించి డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం

నాకు హిందూ ముస్లింలు ఇద్దరూ సమానమే

హిందూ ముస్లింలు నాకు రెండు కళ్లు

మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలి

జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి

విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం

నైపుణ్యం నేర్చుకోండి.. అది మీ జీవితాలను మారుస్తుంది

మీ అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నా



SIR పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు

బెంగాల్ లో గెలిచామని ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారు

బెంగాల్ లో మమతా బెనర్జీ వదిలేశారెమో.. ఇక్కడ మా కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని నేను చెప్పా

గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి...

ఏ ఒక్క అర్హుడు ఓటు హక్కును కోల్పోకుండా చూడండి

ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిగా మారి ఓటు హక్కును కాపాడాలి.

# వచ్చే ఏడాది ఇందిరమ్మ టవర్స్ నుంచే బోనాలు ఎత్తిస్తాం

- **గత ప్రభుత్వం పేదలను దోచుకుంటే ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తోంది**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:-**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నేడు శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం సాయంత్రం కూకట్పల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం కమిషన్లు రావన్న కారణంగా పేదలకు ఇళ్ళు కట్టలేదని, కమిషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. దీనికి భిన్నంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఎకరా 200 కోట్ల రూపాయల వరకు ఉన్నప్పటికీ హైదరాబాద్ మహానగరంలో పెద్ద పెద్ద టవర్స్ పక్కనే పేదలకు కూడా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి ఆచరణలోకి తెచ్చిందన్నారు. హస్తం పార్టీ రాష్ట్ర ప్రజలకు నేస్తమని మంత్రి గుర్తుచేస్తూ ఈ ప్రభుత్వం తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియగా చేపడుతుందన్నారు. తొలివిడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి సంకల్పించామని దీనికి సంబంధించి ఇప్పటి వరకు 51 వేల దరఖాస్తులు వచ్చాయని, మరో రెండు రోజుల్లో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందని అన్నారు. ఆ కార్యక్రమం తర్వాత అందరి సమక్షంలో ఎటువంటి లాలూచీలు లేకుండా పారదర్శకంగా మంత్రులతో సైతం ఎవరి సిఫార్సులు లేకుండా అందరి ముందు లక్కి డిప్ తీసి ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. లబ్ధిదారులకు ముందే ఇళ్ల వివరాలను అందిస్తాం కాబట్టి వారు దగ్గరుండి కాంట్రాక్టర్ తో నాణ్యంగా తమ ఇళ్ళను కట్టించుకోవచ్చునని సూచించారు .ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని గత ప్రభుత్వ పాలకులు జీర్ణించుకోలేక కక్షపూరితంగా గుడ్డ కాల్చి నెత్తిన వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ గత ప్రభుత్వం పదేళ్లలో నిర్మించిన ఇళ్ల కంటే మరో రెండున్నర ఇళ్లలో మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తామని ,అది చేయకపోతే తాను శాసనసభకు పోటీ చేయనని మరోసారి మంత్రి పొంగులేటి ప్రకటించారు. గతంలోనే ఈ ఛాలెంజ్ విసిరినప్పటికీ కిండర్ కింగ్ దీన్ని స్వీకరించలేదని, ఆయన నుంచి ఎటువంటి స్పందన లేదని అన్నారు. అంతేగాక సొల్లు పురాణం సొల్లు కథలు చెబుతూ పేదలను పేదల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని అవి ప్రభుత్వ భూములు కాకపోతే రెండు రోజుల్లోనే ఆ భూములపై నిషేధం తొలగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు

# బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు 'ఇంటింటా...

**(మొదటి పేజీ తరువాయి)**

ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**పేద, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత**

కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు.

**మొదటి దశలో 1.19 లక్షల మందికి అవకాశం**

కుట్టు మిషన్లు కోరుకునే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, మొదటి దశలో 1.19 లక్షల మంది అర్హులకు ప్రయోజనం కల్పిస్తామని మంత్రి చెప్పారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువ మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**మహిళల ఉపాధికి ప్రభుత్వం అండ**





మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. అదే విధంగా 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం ద్వారా బీసీ మహిళలకు ఇంటి నుంచే ఆదాయం పొందే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయిస్తూ, వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల బలహీన వర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కులగణన అనంతరం బీసీల అభివృద్ధికి సంబంధించిన తదుపరి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు.

**పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి**

ఈనెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు హెచ్ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ చాంపియన్‌గా నిలుస్తోందని, మహాత్మా జ్యోతిబాపూలేను స్మరించుకుంటూ ప్రగతి భవన్‌ను "మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్" గా, సచివాలయాన్ని "డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం'"గా పేరు మార్చినట్లు తెలిపారు.అలాగే ఈనెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం 14.08.2026
సంపుటి : 09 సంచిక : 66 , పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com

## కీలక పదవులు వాళ్లకే: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

కాంగ్రెస్తో సంబంధం లేని వారు ప్రభుత్వంలో కీలక పదవులు అనుభవించడం బాధాకరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో ఏపూరి సోమన్న పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కులం కార్డుతో అవినీతికి పాల్పడుతున్న వారిపై మండిపడ్డారు. నిజాయతీ పరులు తన వెంట నిలిస్తే తమిళనాడు తరహా రాజకీయ మార్పు తెస్తానని ధైర్యం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ను తొలిసారి ఎదిరించిన తనను ఓడించేందుకు 100 మంది ఎమ్మెల్యేలు వచ్చారని గుర్తుచేశారు.

# కూకట్ పల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

## పేదల సొంతింటి కలను నిజం చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

కూకట్ పల్లి నియోజకవర్గంలో "ఇందిరమ్మ ఇండ్లు" టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని కీలక ప్రసంగం చేశారు.

పేదల సంక్షేమం, పట్టణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఆధునిక వసతులతో కూడిన ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో 'ఇందిరమ్మ ఇండ్లు' టవర్స్‌కు శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇండ్లు ఇస్తున్నట్లు సీఎం వెల్లడించారు.

▶ మిగతా 2లో

## హిందూ ముస్లింలు రెండు కళ్లు అని మాటల్లో కాదు.. చేతల్లో చూపించారు సోనియా గాంధీ

- మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది
- మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ ” కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2

## వచ్చే ఏడాది ఇందిరమ్మ టవర్స్ నుంచే బోనాలు ఎత్తిస్తాం


2

- ఎటువంటి లాలూచీ లేకుండా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి


12

## బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు'



- 119 నియోజకవర్గాల్లో 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీకి శ్రీకారం
- ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 100 శాతం సబ్సిడీపై ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12 వేలు
- బీసీ మహిళల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి ఆర్థిక వృద్ధి సాధించడమే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 13:**

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### 1.19 లక్షల మహిళలకు ప్రయోజనం

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు.

▶ మిగతా 2లో

## సభలో తొలిసారి వందేమాతరం ఆరు చరణాల ఆలాపన..

### ముగిసిన వర్షాకాల సమావేశాలు





**న్యూఢిల్లీ వెలుతురు ఆగష్టు 13, 2026:**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది.

▶ మిగతా 2లో

## భారత్ బనానా రిపబ్లిక్ కాదు: కిరణ్ రిజిజు

- "ఈ బిల్లు ఉద్దేశం ఏమిటి...?"



**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 13:**

"ఒకవైపు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రపంచం నలుమూలల నుండి RSSకి కోట్ల రూపాయలు విరాళాలుగా వస్తున్నాయి.

▶ మిగతా 2లో

## 73 లక్షల ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ అప్రమత్తం కావాలి

- బీఎల్ఏలు ప్రతి ఓటును పరిశీలించాలి: మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు, 13:**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జూమ్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేకంగా చర్చించింది. సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.తెలంగాణలో సుమారు 73 లక్షల ఓట్లను తొలగించే ప్రక్రియ, మరో 64 లక్షల ఓట్లను అనుమానాస్పద,అనమాలిస్ కేటగిరీలో ఉంచడం వంటి అంశాలను కాంగ్రెస్ పార్టీ అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని ఆమె పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఇంత పెద్ద స్థాయిలో ఓటర్ల జాబితాలో మార్పులు చోటుచేసుకోవడం ఆందోళనకరమని, ఇతర రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలు, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తంగా ఉండాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు సమాచారం.ఓట్ల తొలగింపు విషయంలో రాజకీయ కుట్ర జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, అయితే ప్రతి ఓటు విషయంలో వాస్తవాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల హక్కును కాపాడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆమె స్పష్టం చేశారు..

### బీఎల్ఏలకు కీలక బాధ్యత

అనర్హులైన ఓట్లను గుర్తించడంతో పాటు, అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడటంలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని సమావేశంలో పేర్కొన్నారు.ప్రతి వార్డులో, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. డిజిటైజ్ కాని ఓట్లు, అనుమానాస్పదంగా గుర్తించిన ఓట్లు, తొలగింపునకు గురైన ఓట్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన చోట అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేయాలని సూచించారు.

▶ మిగతా 2లో

## ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం


2

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా కార్యక్రమం

## లోక్ సభ నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 13:**



లోక్ సభ నిరవధికంగా వాయిదా పడింది. సవరించిన వందేమాతరం గీతాన్ని గురువారం తొలిసారి లోక్సభలో ఆలాపించారు. అనంతరం స్పీకర్ సభను నిరవధిక వాయిదా వేశారు.

## నిండుకుండలా శ్రీశైలం డ్యాం

**శ్రీశైలం వెలుతురు ఆగస్టు 13:**



ఎగువన కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలంలోకి వరద పోటెత్తుతుంది. రోజుకు సగటున 6.50 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 183.41 TMCలుగా ఉంది. వరద ఇలాగే కొనసాగితే 5 నుంచి 6 రోజుల్లో డ్యామ్ పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రాజెక్టు నిర్వహణలో తగిన జాగ్రత్తలు అవసరమని, నిర్లక్ష్యంగా ఉండకూడదని CWC అధికారులు సూచించారు.

## యుఎస్ వచ్చిన 600 మంది గర్భిణుల వీసాలు రద్దు


**అమెరికా వెలుతురు ఆగస్టు 13:**



బర్త్ టూరిజంపై అమెరికా ఉక్కుపాదం మోపుతోంది. పిల్లలను కనడానికే యూఎస్ కు వచ్చే వారిని నియంత్రిస్తోంది. ఒక్క జూలైలోనే 9వ నెల గర్భంతో ఉండి అమెరికాకు వచ్చిన 600 మంది వీసాలను రద్దు చేసింది. బర్త్ టూరిజం నిరోధక టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో వీసాలను పరిశీలించి రద్దు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో తెలిపారు. మరోవైపు కఠిన వీసా నిబంధనల కారణంగా ఈ ఏడాది అమెరికాకు వచ్చిన విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది.

# ప్రజల చేత.. ప్రజల కొరకు.. ప్రజాస్వామ్యం

## ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు కాదు.. ప్రజల హక్కులు, స్వేచ్ఛలు, జవాబుదారీతనాన్ని కాపాడే వ్యవస్థ




'డెమోస్' అంటే ప్రజలు, 'క్రాటోస్' అంటే పాలన అనే ప్రాచీన గ్రీకు పదాల నుంచి 'డెమోక్రసీ' అనే పదం వచ్చింది. అంటే ప్రజల పాలన. ప్రజాస్వామ్యంలో రాజకీయాధికారం అంతిమంగా ప్రజలదే. ప్రతి పౌరుడికి ఓటు హక్కు, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, ప్రజా వ్యవహారాల్లో భాగస్వామ్యం అయ్యే హక్కు ఉంటాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థ పౌరుల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలకు రక్షణగా నిలవాలి. భావ ప్రకటనా స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు వంటి రాజ్యాంగ హక్కులను కాపాడాలి. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి. న్యాయవ్యవస్థతో పాటు ఇతర రాజ్యాంగ సంస్థలు అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే స్వతంత్ర వ్యవస్థలుగా పనిచేయాలి.

అందువల్ల ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించడం మాత్రమే కాదు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో పాలన సాగించడం కూడా ప్రజాస్వామ్యానికి అంతర్భాగమే.

### బూర్జువా ప్రజాస్వామ్యంపై మార్క్సిస్టు విశ్లేషణ

మార్క్సిస్టు సిద్ధాంతంలో పెట్టుబడిదారీ వ్యవస్థలోని ప్రజాస్వామ్యాన్ని విశ్లేషించేందుకు 'బూర్జువా ప్రజాస్వామ్యం' అనే పదాన్ని ఉపయోగిస్తారు. మార్క్సిస్టు ఆలోచనాపరుల ప్రకారం, ఇటువంటి వ్యవస్థలు సార్వత్రిక ఓటు హక్కు, ఎన్నికల్లో పాల్గొనే అవకాశం, వాక్ స్వాతంత్ర్యం, సంఘ స్వేచ్ఛ వంటి హక్కులను కల్పించినప్పటికీ.. ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన ఉత్పాదక వనరులు, సంపద, మీడియా, రాజకీయ ప్రభావంపై ఆర్థికంగా శక్తిమంతమైన వర్గాల ఆధిపత్యం కొనసాగుతుందని వారు విశ్లేషిస్తారు.సంపద కేంద్రీకరణ, మీడియాపై ప్రభావం, లాబీయింగ్, ఆర్థిక వనరుల ఆధిపత్యం వంటి అంశాలు రాజకీయ నిర్ణయ ప్రక్రియను ప్రభావితం చేసే అవకాశం ఉందని మార్క్సిస్టు విశ్లేషణ చెబుతుంది. అందువల్ల రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు ఆర్థిక ప్రజాస్వామ్యం కూడా అవసరమని ఆ సిద్ధాంతం వాదిస్తుంది.

### భారతదేశంలో ప్రజాస్వామ్య వికాసం

భారతదేశంలో ప్రజాస్వామ్య భావనకు చారిత్రకంగా వివిధ రూపాలు కనిపిస్తాయి. కొంతమంది చరిత్రకారులు ప్రాచీన భారతదేశంలోని గణసంఘాలు, మహాజనపదాల్లోని కొన్ని పాలనా పద్ధతులను ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన తొలి రూపాలుగా పేర్కొన్నారు. కాలక్రమేణా ఈ భావనలు ఆధునిక రాజ్యాంగ ప్రజాస్వామ్యంగా పరిణామం చెందాయి.స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ తదితర నాయకులు ప్రజల భాగస్వామ్యం, రాజకీయ హక్కుల ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పారు.

మరోవైపు కమ్యూనిస్టు ఉద్యమకారులు, భగత్‌సింగ్ వంటి విప్లవ కారులు రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రధాన ఉత్పాదక రంగాలపై ప్రజాస్వామ్య నియంత్రణ అవసరమని వాదించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలకు పునాది వేసింది. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం బలమైన పునాదులను కల్పించింది.దశాబ్దాలుగా కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు మారినప్పటికీ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ తన ప్రయాణాన్ని కొనసాగించింది.

### ప్రజాస్వామ్య సంస్థలపై పెరుగుతున్న ఆందోళనలు

అయితే ఇటీవలి సంవత్సరాల్లో దేశంలోని ప్రజాస్వామ్య సంస్థల పనితీరు, స్వతంత్రతపై వివిధ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ పాలనలో అధికార కేంద్రీకరణ, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత, పౌర స్వేచ్ఛలు, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై ప్రతిపక్షాలు, పౌరసమాజ సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ప్రభుత్వ విధానాలను విమర్శించే కార్యకర్తలు, జర్నలిస్టులు, మేధావులు, ప్రతిపక్ష నాయకులపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు కావడం, దీర్ఘకాలం న్యాయపోరాటాలు కొనసాగడం ప్రజాస్వామ్య స్వేచ్ఛలపై చర్చకు దారితీస్తోంది.

ఉమర్ ఖాలిద్ కేసు, స్టాన్ స్వామి వ్యవహారం, సుధా భరద్వాజ్, ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా వంటి కేసులు ఈ చర్చలో తరచూ ప్రస్తావనకు వస్తున్నాయి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, అణగారిన వర్గాల హక్కుల కోసం పనిచేయడం నేరంగా మారకూడదనే వాదన కూడా ఈ సందర్భంలో ముందుకు వస్తోంది.అయితే తీవ్ర నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు, న్యాయస్థానాల తీర్పులు వంటి అంశాలను కూడా రాజ్యాంగబద్ధమైన న్యాయ ప్రక్రియలోనే చూడాలి. నేరారోపణకు గురైన ప్రతి వ్యక్తికి న్యాయపరమైన విచారణ, రక్షణ హక్కు, చట్టం ముందు సమానత్వం వంటి రాజ్యాంగ హక్కులు ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకం.

### ప్రజాస్వామ్యానికి బలమైన సంస్థలే రక్షణ

ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఎన్నికలు మాత్రమే సరిపోవు. స్వతంత్ర న్యాయవ్యవస్థ, స్వేచ్ఛాయుత మీడియా, పారదర్శక ఎన్నికల వ్యవస్థ, బలమైన పార్లమెంటరీ సంప్రదాయాలు, స్వతంత్ర రాజ్యాంగ సంస్థలు, చైతన్యవంతమైన పౌర సమాజం అవసరం.అలాగే అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉండాలి. ప్రతిపక్షానికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉండాలి. జర్నలిస్టులు భయపడకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలి. ప్రజా ఆస్తులు, సహజ వనరులు, ఆర్థిక విధానాలపై ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి.ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ పాలన మాత్రమే కాదు.. మైనారిటీ హక్కులకు రక్షణ కూడా.

ప్రజాస్వామ్యం అంటే అధికారంలో ఉన్నవారిని ఎన్నుకోవడం మాత్రమే కాదు.. ఆ అధికారాన్ని ప్రశ్నించే హక్కును కాపాడుకోవడం కూడా.2026 జూన్ 22న పంజాబ్‌లో ఫాసిజం వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో వివిధ సంస్థలు జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించినట్లు వెల్లడైంది. నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

### చరిత్ర మనకు ఒక విషయం స్పష్టంగా చెబుతోంది.

ప్రజాస్వామ్యం ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నప్పుడే బలంగా ఉంటుంది.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం.. ప్రజల కొరకు పనిచేసే ప్రభుత్వం.. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యానికి అసలైన అర్థం చేకూరుతుంది.

అందుకే ప్రజాస్వామ్యాన్ని కేవలం ఓటు వేసే రోజుకు పరిమితం చేయకుండా.. ప్రతిరోజూ ప్రజల హక్కులను, స్వేచ్ఛను, సమానత్వాన్ని, న్యాయాన్ని కాపాడే జీవన విధానంగా మార్చాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంది.

ప్రజల చేత.. ప్రజల కొరకు.. ప్రజల పాలన సాగినప్పుడే ప్రజాస్వామ్యం సార్థకమవుతుంది.



వై.ఎల్. అశోక్, M.Com., MCJ. సీనియర్ జర్నలిస్ట్

# అవయవదానం కొత్త జీవితాన్ని ప్రసాదించే గొప్ప కార్యం: డాక్టర్ శ్రీ భూషణ్ రాజు

## ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా 'వార్త' - మీడియా కార్యశాలను నిర్వహించిన పీఐబీ హైదరాబాద్




**హైదరాబాద్ పిఐబి వెలుతురు 13 ఆగష్టు 2026:**

ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్ కవాడిగూడలోని సిజీవో టవర్స్ వేదికగా 'అవయవ దానం: అపోహలు – వాస్తవాలు' అంశంపై 'వార్త' పేరుతో మీడియా కార్యశాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో నిర్వహించింది. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్, అధిపతి... ఎస్‌వోటీటీవో (జీవన్‌దాన్) విభాగ అధిపతి డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పీఐబీ, హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ (ఐఐఎస్) ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ "దేశంలో అవయవ మార్పిడికి ఉన్న డిమాండ్, దాతల ద్వారా అందుబాటులో ఉన్న అవయవాల మధ్య గణనీయ వ్యత్యాసం ఉంది. అవయవ దానాన్ని, మార్పిడి ప్రక్రియలను సమన్వయం చేయడంలోనూ, ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించడంలోనూ ఎన్‌వోటీటీవో, ఎస్‌వోటీటీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. 'వార్త' వంటి మీడియా కార్యశాలల ద్వారా... అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, ఈ అపోహలకు–వాస్తవిక వైద్యపరమైన అంశాలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించే సమాచారాత్మక సదస్సులను మేం నిర్వహిస్తున్నాం" అన్నారు.నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నెఫ్రాలజీ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ప్రసంగిస్తూ... "మరణించిన వ్యక్తి మరొక వ్యక్తికి జీవితాన్ని అందించగల ఒక ఉదాత్తమైన చర్యగా అవయవ దానాన్ని మనమంతా... ఈ ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా గుర్తించాలి. అవయవ మార్పిడిలో వైద్య శాస్త్రం అద్భుతమైన పురోగతి సాధించినప్పటికీ, మానవ అవయవాలను పూర్తిగా తిరిగి సృష్టించడం ఇంకా సాధ్యం కాలేదు. అందుకే దాతలు, వారి కుటుంబాల ఉదారత ఎంతో అమూల్యమైనది" అన్నారు.అవయవ మార్పిడిలో ఉండే సంక్లిష్టతలను వివరిస్తూ... మార్పిడి చేసిన అవయవాన్ని మానవ రోగనిరోధక వ్యవస్థ సహజంగానే ఒక అన్య పదార్థంగా గుర్తించి, దానిని తిరస్కరించడానికి ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. 'వైద్య రంగంలో వచ్చిన పురోగతి వల్ల ఈ రోగనిరోధక ప్రతిస్పందనను నియంత్రించడం, అవయవ మార్పిడి ఫలితాలను మెరుగుపరచడం సాధ్యమైంది. ఈ తిరస్కరణను నివారించడం, గ్రహీతను ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడం మధ్య ఒక సున్నితమైన సమతుల్యతను కాపాడుకోవడం ఇప్పటికీ ఒక ముఖ్యమైన సవాలుగానే ఉంది' అని డాక్టర్ శ్రీ భూషణ్ రాజు తెలిపారు."అవయవ మార్పిడి విజయం అంతిమంగా అవయవాల లభ్యతపైనే ఆధారపడి ఉంటుంది. వైద్య శాస్త్రం అధునాతన మార్పిడి విధానాలు, ఔషధాలను అభివృద్ధి చేసినప్పటికీ... అవయవాలను కర్మాగారాల్లో తయారు చేయడం సాధ్యం కాలేదు. అందువల్ల, అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగులకు కొత్త జీవితాన్ని పొందేందుకు అవయవ దానం అత్యంత కీలకం" అని ఆయన తెలిపారు.ఎన్‌వోటీటీవో, ఎస్‌వోటీటీవోలతో కలిసి మానవ అవయవాలు, కణజాలాల మార్పిడి చట్టం (టీహెచ్‌వోటీఏ)... దేశంలో అవయవ దానం, మార్పిడిల నియంత్రణ, బలోపేతం కోసం ఒక ముఖ్యమైన విధాన ప్రణాళికను అందిస్తోందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, పారదర్శక అవయవ కేటాయింపు వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవయవ దానాన్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలతో సహా దాని పాత్రనూ డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ప్రముఖంగా ప్రస్తావించారు. అవయవ దానాన్ని ప్రోత్సహించడం, మార్పిడిని సులభతరం చేయడం, అంతిమంగా అవయవ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు పునర్జన్మను అందించడం ఈ ప్రయత్నాల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అవయవ దానానికి సుముఖంగా ఉన్నప్పటికీ, వారి కుటుంబ సభ్యుల అవయవాలు వైద్యపరంగా సరిపోలని రోగుల విషయంలో స్వాప్–ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక కీలకమైన ఎంపిక అవుతుందని డాక్టర్ భూషణ్ రాజు స్పష్టం చేశారు. ఇటువంటి సందర్భాల్లో తగిన చట్టపరమైన, వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా పరస్పరం సరిపోలే దాత–గ్రహీత జంటలను కలపవచ్చని ఆయన వివరించారు. గతంలో అవయవ దానాన్ని ప్రధానంగా వైద్యపరమైన లేదా శాస్త్రీయ అంశంగానే పరిగణించేవారనీ... ఇది క్రమంగా ఆర్థిక, కుటుంబపరమైన అంశాలతో కూడిన సామాజిక అంశంగా మారుతూ, ప్రస్తుతం డిమాండ్–సరఫరాల మధ్య అంతరానికి కారణమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ అంతరాన్ని పూడ్చడానికి, అవయవ దానాన్ని బహిరంగ చర్చల్లోకి తీసుకురావాలన్నారు. మరింత అవగాహనను, సమ్మతిని కల్పించడానికి కుటుంబాలు, సమాజాల మధ్య చర్చలను ప్రోత్సహించాలని డాక్టర్ భూషణ్ రాజు సూచించారు. అపోహలు, తప్పుడు అభిప్రాయాలను తొలగించి, అవయవ దానంపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని, విజ్ఞానవంతమైన చర్చలు విస్తృతంగా నిర్వహించాలని ఈ సమావేశం పిలుపు నిచ్చింది. ఈ కార్యశాలలో పాల్గొన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అవయవ దానానికి సంబంధించిన వివిధ అంశాలపై సంభాషించారు.

### నేపథ్యం:

దేశంలో అవయవ దానం, మార్పిడి కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపట్టింది. భారత అవయవ దాన దినోత్సవమైన 16వ తేదీన... స్వచ్ఛంద కుటుంబ చర్చలు, ప్రతిజ్ఞలను ప్రోత్సహించడానికి "జుగ్ జుగ్ జియో (అంగ్‌దాన్ కరో, జుగ్ జుగ్ జియో)" ఉద్యమాన్ని నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎన్‌వోటీటీవో) ప్రారంభించింది. ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం, అవయవ దానాన్ని ప్రోత్సహించడం, దేశవ్యాప్తంగా అవయవ మార్పిడి వ్యవస్థను బలోపేతం చేయడం ఈ ప్రయత్నాల ముఖ్యోద్దేశం. అవయవ దానానికి సంబంధించిన సమాచారం, సహాయం కోసం 1800–11–477 నంబరుతో 24x7 టోల్–ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంది.

# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించి ఆహార పదార్థా లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్.కమిషన్ చైర్మన్ సభ్యులు

- ఆహారభద్రత చట్టం ప్రకారం మెనూ బోర్డు ఏర్పాటు చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలి
- తెలంగాణ రాష్ట్రఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమీషన్ సభ్యులు ఓరిగంటి ఆనంద్

**మంచాల వెలుతురు ఆగస్టు 13:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెట్టే ఫుడ్ కు సంబంధించిన ఆహార పదార్థాలను కిచెన్ లో వంటచేసే సామాగ్రిని డైనింగ్ హాల్ ను పరిశీలించిన తెలంగాణ రాష్ట్రం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరిగంటి ఆనంద్ శారద భారతి ఈసందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి.శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యుడు ఓరిగంటి ఆనంద్ కలిసి మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు 2500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు వారికి సంబంధించిన ఆహారం పెట్టే విషయంలో ఆహార భద్రత చట్టంలో ఉన్న మెనూ ప్రకారం విద్యార్థులకు టిఫిన్ భోజనం పెట్టడం లేదుఅన్నా రు ప్రతిరోజు విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ పెట్టాలి కానీ రైస్ తో చేసిన ఆహారం పెడుతున్నారని కమిటీ సభ్యులు ఆగ్రహంవ్యక్తం చేశారు తెలంగాణ పబ్లిక్ పాఠశాల విద్యార్థులకు వండి పెట్టే ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నాయి కానీ మెనూప్రకారం పెట్టడం లేదు అనిఅన్నారు విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలి అంటే



ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు విద్యార్థులు తినే ఆహారాన్ని పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కమిషన్ సభ్యులు

మెనూప్రకారం ఆహారం అందిస్తేనే ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకొని మెనూ బోర్డు ఏర్పాటు చేసి ప్రతిరోజు విద్యార్థులకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు అన్ని విషయాలు క్లుప్తంగా బోర్డులో వ్రాయాలి రికార్డు నమోదు చేయాలి ప్రతిరోజు ఉదయం ఇడ్లీసాం బార్ దోశ చెక్నిపూరి కూర్మ ఉప్మా.బోండా చపాతి రాగి జావా లాంటి టిఫిన్స్ పెట్టాలి అనిఅన్నా రు విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతి నెలకోసారి విద్యార్థులకు వైద్యాపరీక్షలు చేయడానికి వైద్య అధికారిని నియమించాలి లేకపోతే 2500 మంది విద్యార్థుల కు అన్యాయం చేసిన వాళ్ళం అవుతాం అనిఅన్నారు విద్యార్థులకు పెట్టే ఆహారం నాణ్యత లేక పోయినా నేను ప్రకారం ఆహారం పెట్టక పోయినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ మాట్లాడు తూ విద్యార్థుల ఫుడ్ విషయంలో అన్నిరకాల చర్యలు తీసుకుంటాం విద్యార్థులకు నాణ్యమై న ఆహారాన్ని అందిస్తాం అని అన్నారు అనంతరం అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన ఫుడ్ సె



ఆరుట్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ కమిటీ సభ్యులు

క్యూరిటీ కమిషన్ చైర్మన్ సభ్యులు అంగన్వాడి కేంద్రాలలో సమస్యలు తెలుసుకున్నారు ఈ కా ర్యక్రమంలో ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరా జ్ మంచాల మండలం తహసిల్దార్ వెంకట ప్రసాద్ రావు ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ జిపిఓ సువాసిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యా యులు పాపిరెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు లాలగారి మన్నెమ్మ గ్రామస్తులు వైయ స్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ప్రజాగలం దామెర భూపాల్ లాలగారి జంగయ్య పార్వతమ్మ పాల్గొన్నారు.



ఆరుట్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ కమిటీ సభ్యులు

# యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గాంధీ, సీఐ సురేష్‌కు ఆహ్వానం



**కూకట్ పల్లి ఆగస్టు 13 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అరేకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ సురేష్ లను యూనియన్ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ నేత, యూనియన్ సభ్యులు కలిసి ఎమ్మెల్యే గాంధీ, సీఐ సురేష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్లాస్ పరిశ్రమకు సంబంధించిన కార్మికులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు యూనియన్ సభ్యుల సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న కార్యాలయం యూనియన్ కార్యకలాపాలకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు యూనియన్ నాయకులు జిల్లా వెంకటేష్, కిషన్, వినయ్, అర్షద్, రషీద్, రాంబాబు పాల్గొన్నారు.



# మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి: అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం



- మహిళా చైతన్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం: వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో పిలుపు

**కూకట్ పల్లి ఆగస్టు 13 వెలుతురు:**

మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, సమాజంలో ఎదురవుతున్న సమస్యలను చైతన్యంతో ఎదుర్కోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బాలానగర్ మండలం దిల్‌కుష్ నగర్‌లోని మహిళా కమ్యూనిటీ హాల్ లో గురువారం మహిళలకు వైజ్ఞానిక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సృజన, కార్యదర్శి వినోద, ట్రెజరర్ సఫియా బేగం హాజరై మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించారు. మహిళలు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి విజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా చైతన్యం పెరిగినప్పుడే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు, వాగ్దానాల అమలులో మహిళలు చొరవ చూపాలని, తమ హక్కుల సాధన కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ అంశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టపరమైన హక్కులతో పాటు సామాజిక, రాజకీయ అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని నాయకులు తెలిపారు. మహిళలు సంఘటితంగా పోరాడినప్పుడే తమ హక్కులను సాధించుకోగలరని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సులోచన, నూర్జహాన్, మాధవి, లత, సువర్ణ, భాగ్య, చైన్ బేగం, యాదమ్మ, ఖాజాబీతో పాటు సుమారు 30 మంది మహిళలు పాల్గొన్నారు.

# వివేకానందనగర్, వెంకటేశ్వరనగర్ డివిజన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- వన్ డే.. వన్ వార్డ్' కార్యక్రమంలో అధికారుల దృష్టికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సమస్యలు

**కూకట్ పల్లి ఆగస్టు 13 వెలుతురు:** వివేకానందనగర్, వెంకటేశ్వరనగర్ డివిజ న్లలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అధికారులను కోరారు. 'వన్ డే.. వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా వివేకానందనగర్ కాలనీ సొసైటీ కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తదితర అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ రెండు డివిజన్ల పరిధిలోని ప్రజా సమస్యలను అధికారులు సమగ్రంగా తెలుసుకునేందుకు అన్ని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. గతంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేసిన విధంగానే ప్రజా సమస్యల పరిష్కారంలోనూ వారి సూచనలు తీసుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.

### నాలాలకు రిటైనింగ్ వాల్స్.. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం..

వివేకానందనగర్, వెంకటేశ్వరనగర్ డివిజన్లలోని నాలాల పొడవునా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని రంగారావు కోరారు. నాలాలోని సీవరేజ్ పైప్‌లైన్ దెబ్బతినడంతో మురుగు నీరు పూర్తిగా నాలాలోకి ప్రవహిస్తోందని, దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ పరిసర కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాజా కుంటలో గత ప్రభుత్వ హయాంలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని 10 ఎంఎల్‌డీ నుంచి 20 ఎంఎల్‌డీకి పెంచిన విషయాన్ని ప్రస్తావించిన ఆయన.. ప్రస్తుతం దాని పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేలా దెబ్బతిన్న సీవరేజ్ లైన్‌ను మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి మురుగు నీటిని పూర్తిగా ఎస్‌టీపీకి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆస్బెస్టాస్ కాలనీ సొసైటీ కార్యాలయం నుంచి కమల ప్రసన్ననగర్ పైప్‌లైన్ రోడ్ బ్రిడ్జి వరకు నాలా రిటైనింగ్ వాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### సీసీ రోడ్లు, పారిశుధ్యం, వీధిదీపాలపై ప్రత్యేక దృష్టి

రెండు డివిజన్ల పరిధిలో సీసీ రోడ్లు, పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాల సమస్యలు కూడా ఉన్నాయని రంగారావు తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఈ రెండు డివిజన్లకు సంబంధించి ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు మంజూరు కాలేదని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులకు కేటాయించాలని కోరారు.

### వాటర్ బోర్డుతో సమన్వయం చేయాలి

హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డుకు సంబంధించిన అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నిధుల కొరత కారణంగా పనులు ముందుకు సాగడం లేదని రంగారావు తెలిపారు. మున్సిపల్ అధికారులు వాటర్ బోర్డు అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన నిధులు మంజూరు చేయించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి



చేయాలని విజ్ఞప్తి చేశారు. వన్ డే.. వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా వివేకానందనగర్ కాలనీ సొసైటీ కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తదితర అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, అత్యవసర సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు డీజీఎం శ్రీనివాస్ రాజు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి జోన్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు, వివేకానందనగర్, వెంకటేశ్వరనగర్ డివిజన్లకు చెందిన వివిధ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కిటెక్చర్ అవార్డ్స్–2026 జోన్–3కు ఘనంగా ముగింపు

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 13 :**

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్కిటెక్చర్ అవార్డ్స్–2026 జోన్–3 కార్యక్రమం మండల పరిధి లోని ధోంతాన్ పల్లి గ్రామంలో గల ఐఎఫ్‌హెచ్‌ఈ ప్రాంగణంలో ఘనంగా ముగిసింది. ఐఎఫ్‌హె చ్‌ఈకి చెందిన ఇక్ఫాయ్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చ ర్ ఆధ్వర్యంలో ఆగస్టు 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు.తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ని 73కుపైగా ఆర్కిటెక్చర్ కళాశాలల నుంచి 130 కుపైగా చివరి సంవత్సరం బి.ఆర్క్ విద్యా ర్థుల థీసిస్ ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో 200 మందికిపైగా విద్యార్థులు, అధ్యాపకులు, వర్ధమాన ఆర్కిటెక్టులు, ప్రాక్టీ సింగ్ ఆర్కిటెక్టులు పాల్గొన్నారు.ఆర్కిటెక్చర్ విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు మూడు విభాగాల్లో అవార్డులను అం దించారు. అత్యుత్తమ చివరి సంవత్సరం థీసిస్ ప్రాజెక్టులకు ఆర్కిటెక్చరల్ థీసిస్ ఎక్సలెన్స్ అవార్డు, ఉత్తమ విద్యార్థికి జేకే ఆయా అవా ర్డు, ఆర్కిటెక్చరల్ హెరిటేజ్ డాక్యుమెంటేషన్‌లో ప్రతిభకు డాక్యుమెంటేషన్ ఆఫ్ ఆర్కిటెక్చరల్ హెరిటేజ్ అవార్డులను ప్రకటించారు. ఆగస్టు 11న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జెటాటెక్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎఫ్‌టీసీసీఐ మాజీ అధ్యక్షుడు ఆర్. రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్గత పరివర్తన, స్వీయ ప్రేరణ ద్వారా లక్ష్యాలను సాధించే విధానంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆర్కిటెక్చరల్ థీసిస్







ప్రదర్శనను ప్రారంభించా రు.ఆగస్టు 12, 13 తేదీల్లో ప్రముఖ ఆర్కిటెక్చర్ నిపుణులతో కూడిన నిర్ణాయక బృందం 130 థీసిస్ ప్రాజెక్టులు, వారసత్వ కట్టడాల డాక్యుమెంటేషన్ అంశాలను పరిశీలించింది. పూణే ఆర్కిటెక్చర్ శిక్షణ, పరిశోధన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్కిటెక్ట్ జయశ్రీ దేశ్‌పాండే, ఆర్కిటెక్ట్ ప్రొఫెసర్ యతిన్ పాండ్యా, ప్రొఫెసర్ డాక్టర్ మనీతా సక్సేనా, ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎస్. అనంత కృష్ణ, ప్రొఫెసర్ ఆర్కిటెక్ట్ నీతి త్రివేది, ప్రొఫెసర్ ఆర్కిటెక్ట్ అనిస్ మహమ్మద్ నిర్ణాయకులుగా వ్యవహరించారు. పది ఉత్తమ థీసిస్ ప్రాజెక్టులను ఎంపిక చేసి, ఆగస్టు 13న నిర్వహించిన బహిరంగ నిర్ణాయక సమావేశంలో విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించారు. అనంతరం తుది విజేతలను ప్రకటించి, నిర్ణా యక బృందం సభ్యులకు ధ్రువపత్రాలు, జ్ఞాపిక లను అందజే శారు.ఈ కార్యక్రమాన్ని ఇక్ఫాయ్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ మహేంద్ర హెచ్. సోనావానే ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రొఫెసర్ శ్రీదేవి పి. ప్రొఫెసర్ సోవన్ బిస్వాస్ కార్యక్రమ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. వందన సమర్పణ, జాతీయ గీతం, సామూహిక ఫొటోతో కార్యక్రమం ముగిసింది.



# పాపిరెడ్డి నగర్ బస్తి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే సమక్షంలో సిఎంసి కమిషనర్ కి చంద్రారెడ్డి వినతి

**కూకట్ పల్లి ఆగస్టు 13 వెలుతురు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తిలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అధికారులను కోరారు. గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన కు చంద్రారెడ్డి వినతిపత్రం అందజేశారు. బస్తీలో దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రంలో వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పాపిరెడ్డినగర్‌లోని 1వ రోడ్డు, బ్లాక్–బి, 5 వ రోడ్డు బ్లాక్–సి ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని చంద్రారెడ్డి తెలిపారు. అలాగే 1,2 వ రోడ్డు లో నూతన రోడ్లు నిర్మించాలని కోరారు. రోడ్డు నంబర్ 8–బి, 11–సి, ప్రజ్ఞా హైస్కూల్ సమీపంలో వర్షపు నీరు తరచూ నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా బస్తీలో పలు వీధిదీపాలు సక్రమంగా పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పనిచేయని వీధి దీపాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అదనపు లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. బస్తీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి, డీజీఎం శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు, బస్తీ నాయకులు నరసింహులు ముదిరాజ్, ఏ. ప్రభాకర్, జీబీ కన్నారావు, మనం ఆంజనేయులు, తాటి కిరణ్, దాకూర్ తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారికి పోస్టు కార్డుల ద్వారా విజ్ఞప్తి

**మంచాల వెలుతురు ఆగస్టు 13:**

మంచాల మండలంలోని కేజీబీవీ పాఠశాలలు, కళాశాలలు , సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బందితో వారి డిమాండ్లను పొందుపరిచిన పోస్టుకార్డులను సేకరించి గౌరవ ముఖ్యమంత్రి కా ర్యాలయా నికి పంపించే కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టీఎస్‌యు టీ ఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ మంచాల మండల అధ్యక్షులు అజ్మత్ ఖాన్ ప్రధాన కార్యదర్శి తుల్జారామ్ ఉపాధ్యక్షులు మండల యాదయ్య భవిత సెంటర్ యాదయ్య పాల్గొన్నారు. ఈ పోస్టుకార్డుల ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారుఅలాగే ఈనెల 16వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కేజీ బీవీ మంచాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలతతో పాటు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మోత్కూర్ చేనేతకార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూర్, ఆగష్టు 13,వెలుతురు :** మోత్కూర్ మండల చేనేత కార్మిక సంఘం ఎన్నికలు మోత్కూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు వంగరీ రాములు అధ్యక్షతన గురువారం రోజున స్థానిక స్ఫూర్తి భవనంలో ఏకగ్రీవంగా జరిగాయి.ఈ కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా పసునూరి యాదయ్య,పోచం కన్నయ్య, అధ్యక్షునిగా పసునూరి సురేష్, ఉపాధ్యక్షులుగా వంగరి యాదగిరి, చిందం శ్రీను, ప్రధాన కార్యదర్శిగా జల్ది సోమయ్య, కోశాధికారిగా దోర్నాల మచ్చగిరి, సహాయ కార్యదర్శిగా రేగోటి యాదగిరి, ప్రచార కార్యదర్శిగా ఎలగందుల అమరేందర్, డైరెక్టర్లుగా బండారి వాసుదేవ్, వేముల దశరథ, గుర్రం అంబదాసు, బంధనాదం ఏన్నయ్య, పోచం శ్రీను, పోచం సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి చైర్మన్ మంచే గోవర్ధన్, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నరసయ్య మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు తాటి లక్ష్మణ్, మోత్కూర్ మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఎలగందుల సత్యనారాయణ, మోత్కూర్ మండల పద్మశాలి సంఘం కోశాధికారి పసునూరి చంద్రయ్య, మోత్కూరు చేనేత సహకార సంఘం కార్యదర్శి మహేశ్వర మధుసూదన్, డైరెక్టర్లు పెండెం రాజారాం, ఏలూరి మచ్చగిరి రహీంఖాన్ పేట చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు దోర్నాల హరీష్ ,డైరెక్టర్ దోర్నాల నరహరి, కొక్కుల సత్యనారాయణ మరియు మోత్కూర్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు జెల్ది రాములు, వంగరి బాలరాజు, తవిటి హరినాథ్, చుంచు లక్ష్మయ్య, జిల్లా సత్తయ్య, పసునూరి నారాయణ, మహేశ్వరం ఏకాంబరం గుర్రం రవి, చేనేత కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అధ్యక్షులు పసునూరి సురేష్ జల్దీసోమయ్య ప్రధాన కార్యదర్శి

# తిమ్మాపూర్ లో ఘనంగా 'హర ఘర్ తిరంగా' ర్యాలీ

- **జాతీయ స్ఫూర్తిని చాటిన బిజెపి శ్రేణులు**
- **తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం..**

**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 13:** హర్ గర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున తిమ్మాపూర్ భారతీయ జనతా పార్టీ శాఖల ఆధ్వర్యంలో నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి అలుగునూర్ వరకు ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ర్యాలీనీ ప్రారంభించారు. ప్రోగ్రాం ముందు నల్లగొండ జడ్పీ స్కూల్ విద్యార్థులతో స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఉద్దేశంతో , దేశ ఐక్యత కోసం హర్ ఘర్ తిరంగా అభియాన్ పేరిట ర్య భారత ప్రభుత్వం 2022 నుండి 'ఈ ప్రోగ్రాం ప్రతి ఏటా నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా . ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి, జాతీయ జెండాతో ప్రతి పౌరుడికి గల బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేడుక ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేవలం అధికారిక వేడుకలకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరూ జాతీయ జెండాతో ప్రత్యక్షంగా మమేకం కావాలనే లక్ష్యంతో ఈ అభియాన్ కొనసాగుతోందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను వారి త్యాగాలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలనీ , ప్రతి ఇల్లు, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలపై మువ్వన్నెల జెండాను గర్వంగా ఎగరవేయాలని కోరారు. 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను యువత, విద్యార్థులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో భారీ ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జాతీయ పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరిలో సమైక్యతను, సమగ్రతను చాటిచెప్పడంతో పాటు భావితరాలకు జాతీయ చిహ్నాల పట్ల గౌరవం, దేశం పట్ల బాధ్యతను పెంపొందించే మహత్తర కార్యక్రమంగా 'హర్ ఘర్ తిరంగా' చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తిరంగా ర్యాలీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ , మువ్వరపు సంపత్ , బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్ , వేల్పుల ఓదెలు , పారకుల చోక్కయ్యలతోపాటు ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైని సన్మానించిన వెలువర్తి యూత్ అసోసియేషన్ సభ్యులు

**వలిగొండ వెలుతురుఆగస్టు 13:** పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గురువారం విధుల్లో జాయిన్ అయిన శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన వెలువర్తి యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా వెలువర్తి గ్రామంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు15న నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి రావాల్సిందిగా నూతన ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద రాజు, మల్లం నరేష్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేష్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, కలుకూరి విక్రమ్, కలుకూరి మహేష్, కూచిమల్ల నాగేంద్రప్రసాద్, ఎడవల్లి గణేష్, చేగూరి మత్స్యగిరి, ఎర్రం సునీల్ తదితరులు పాల్గొన్నారు.





# చిన్ననాటి స్నేహితురాలికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**మోత్కూర్, ఆగస్టు 13, వెలుతురు :** భర్తను కోల్పోయిన స్నేహితురాలికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మోత్కూర్ హైస్కూల్ 2002–03 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన బొడ్డుపల్లి రజిత భర్త సంతోష్‌కుమార్ ఇటీవల అకాల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని స్నేహితులు గురువారం పరామర్శించారు. రజిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎస్.ఎస్.సీ బ్యాచ్ స్నేహితులు రూ.లక్ష సేకరించారు. గురువారం రజిత కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముశం ఉపేంద్ర, చింతల హేమలత, బత్తిని విజయ, బొడ్డుపల్లి గీత, జినుకల సంగీత, ఎండీ. కమురున్నిసా, బద్దం మహేశ్వరి, ఎరసానిపల్లి జయలక్ష్మి, అవిశెట్టి యాదగిరి, కూరెళ్ల కృష్ణ, తేరాల కృష్ణ, ఓర్సు గోపాల్, బోయిని వెంకటేష్, బుశిపాక బందయ్య, గనగాని మహేష్, పానగంటి సంతోష్, కూసంపల్లి శ్రీను, చింత నర్సింహ, కట్టెకోల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భావంతో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తోడ్పడాలి: కుమార్ యాదవ్

**కూకట్ పల్లి ఆగస్టు 13 వెలుతురు:** ప్రతి భారతీయుడు జాతీయ భావంతో మెలిగి దేశ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని బీజేపీ నాయకులు కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ లోని తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశం పట్ల ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తి మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.జాతీయతే ఊపిరిగా ప్రతి భారతీయుడు జీవించినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ఆచారాల కూడిన భారత దేశం 'భిన్నత్వంలో ఏకత్వం' అనే స్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రజలను జాతి సమైక్యత వైపు నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని కుమార్ యాదవ్ తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికి విఘాతం కలిగించే శక్తులు ప్రయత్నించినప్పుడు ప్రతి భారతీయుడు ఐక్యంగా దేశ సమైక్యతను కాపా డాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాన్ని చాటాలని ఆయన కోరారు. స్వా తంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరిం చు కుంటూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని కుమార్ యాదవ్ సూచించారు.



# వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గడ్డం మల్లేశం

- **శుభాకాంక్షలు తెలిపిన విశ్వవిద్యాలయాలు దివ్యాంగుల ఫోరం**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 13:** చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ జి మల్లేశం ను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిడబ్ల్యూ 2016 దివ్యాంగుల చట్టం విశ్వవిద్యాలయాలలో దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేయాలని కోరారు. 2016 చట్టంపై విశ్వవిద్యాలయంలో సెమినార్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి రిజిస్టర్ సానుకూలంగా స్పందించి సెమి నార్కు సమయం కేటాయిస్తామని దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేస్తామని డాక్టర్ అశోక్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు దొరపల్లి దానమ్మ. విశ్వవిద్యాల యాల రాష్ట్ర మెంబర్ గుండె శంకర్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

- **ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాల అమలుపై ఆరా**

**గుండాల ఆగస్టు 13 (వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగా గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నింగ్ వాక్ నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెల్లంకి సోమనరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండబోయిన నరసింహ, గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత 200 యూనిట్ల విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతున్నాయా లేదా అనే విషయాలను ఆరా తీశారు. అర్హత ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందని వారి వివరాలను నమోదు చేసుకుని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా తగిన చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనంతుల సోమయ్య, యాదండ్ల ఆండాలు, తెరాల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బోయిని సోమయ్య, తాళ్లపల్లి లక్ష్మీనారాయణ, ఉడుత శ్రీను, యాదండ్ల సత్తయ్య, ఇందిరాల ఉప్పలయ్య, బోయిని అశోక్, గోల్కొండ కిష్టయ్య, సింగారం బిక్షపతి, సింగారం పుష్పమ్మ, ఉడత మల్లమ్మ, లింగంపల్లి మహేష్, సజ్జన నరసయ్య, ఉడుత సంపత్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- **రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఉమాహారతి**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ ఉమాహారతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఓపీ విభాగం, వార్డులు, మందుల నిల్వలు, వైద్య పరికరాలు, రికార్డులు, సిబ్బంది హాజరు పట్టిక తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ ఉమాహారతి పేర్కొన్నారు. ఈ తనిఖీలో డిప్యూటీ కలెక్టర్ ప్రతిభతో పాటు పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 13:**

కరీంనగర్ బీజేపీ నార్త్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. దేశభక్తి భావాన్ని ప్రజల్లో మరింత బలోపేతం చేయడం, ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేయాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహించబడింది.ఈ ర్యాలీ ఎస్ఆర్ఆర్ కళాశాల నుండి ప్రారంభమై కోర్టు సర్కిల్‌లోని అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగింది. ర్యాలీలో పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలతో ముందుకు సాగారు.ర్యాలీ అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు పూలమాల వేసి



ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఉన్న వారందరూ కలిసి జాతీయ గీతం ఆలపించి దేశానికి తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశ ఐక్యత, సమగ్రత, దేశభక్తి భావనకు ప్రతీక అని అన్నారు. ప్రతి పౌరుడు జాతీయ పతాకాన్ని గౌరవంగా ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు గారు , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ బండ



రమణారెడ్డి, బీజేపీ నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, నాయకులు భారీ జితేందర్,చిగిరి రవీందర్, మాడిశెట్టి సంతోష్, బోయిని శ్రీనివాస్, కైలాస నవీన్, గాండ్ల నరేష్ ,నక్క ప్రమోద్, వెంకటేష్, వినయ్ ,నికిల్,మహేష్, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువమోర్చా నాయకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వినాయక చవితికి ముందే విద్యుత్ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- **27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డుల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని 27వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ కోరారు. ఈ మేరకు విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. మండపాల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున విద్యుత్ వైర్ల కారణంగా ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కేబుళ్లు అస్తవ్యస్తంగా, బహిరంగంగా ఉండటం



ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రమాదాలకు తావులేకుండా పాత కేబుళ్లను సురక్షితమైన ఇన్సులేటెడ్ కేబుళ్లతో మార్చాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.భవాని మందిర్ రోడ్డులోని రాచన్నపేట్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గణేష్ మండపం వద్ద ప్రతి సంవత్సరం విద్యుత్ వైర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మండపానికి విద్యుత్ వైర్లు చాలా సమీపంలో ఉన్నందున అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి, ఉత్సవాలు ప్రారంభమయ్యేలోపు అవసరమైన మార్పులు, భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. భక్తులు, నిర్వాహకులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని

ఈ అంశాన్ని అత్యవసరం గా పరిగణించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ జెండా స్ఫూర్తి దేశాన్నినడిపిస్తుంది

- **మోడీ గారి పిలుపు అందుకొని దేశ వ్యాప్తంగా "హర్ ఘర్ తిరంగా స్థిరంగా ర్యాలీ" జరుగుతోంది**
- **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన వాడే సంగప్ప**

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 13 :**

సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు అందుకొని దేశమంతటా హర్ ఘర్ – తిరంగా కార్యక్రమం స్ఫూర్తితో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు. దేశమంతటా యువకులు, విద్యార్థులు మేధావులు ఉద్యోగులు తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్నారని చెప్పారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేటలో జరిగిన తిరంగా ర్యాలీలో విద్యార్థులు, యువకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. గతం లో కేవలం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు మాత్రమే జాతీయ జెండా ఎగురవేసే అవకాశం ఉండేదాని, కానీ ప్రతి ఒక్కరికి జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసే హక్కును కల్పించిన ఘనత కేవలం ప్రధాని నరేంద్ర మోడీ దాని ఆయన అన్నారు.



మోడీ గారి పిలుపు మేరకు నిజాంపేట లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు జరిగిన తిరంగా ర్యాలీ లో వందలాదిమంది యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారని ఆయన వివరించారు. ఈ ర్యాలీలో నారాయణఖేడ్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాజు గౌడ్, పార్టీ నాయకులు పట్నం మాణిక్, కాశీనాథ్, చిలుక అంజి, నాగధర్ సాయి, సగణాకర్, మల్లేశం, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.





# హోతీ-కే టీజీ స్కూల్, కాలేజీని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ గురువారం హోతీ–కేలోని టీజీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీని తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాల ప్రాంగణాల్లో పారిశుధ్యం, పరిశుభ్రత, నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బందికి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ సూచించారు. పాఠశాల పరిసరాలు, ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్రతను కాపాడాలని ఆదేశించారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి





- **ప్రతినెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి: సీఐటీయూ...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

జహీరాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మే నెల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. మే నెల జీతాలు అందకపోవడంతో మున్సిపల్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతినెల 7వ తేదీలోపు కార్మికులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనరల్ బడ్జెట్ లేదనే కారణంతో ఎస్టీఓల ద్వారా వేతనాల కోసం చెక్కులు పంపించినా ఇప్పటివరకు జీతాలు అందకపోవడం బాధాకరమన్నారు.పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను ట్రెజరీలో నిలిపివేసి ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, బడా కాంట్రాక్టర్లకు నిధులు వెంటనే విడుదల చేస్తున్న ప్రభుత్వం కార్మికుల జీతాల విషయంలో జాప్యం చేయకూడదని అన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.సీఐటీయూ ప్రతినిధుల వినతిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ.. వేతనాల చెల్లింపులో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైతే మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి నిధులు కేటాయించి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు యశోదమ్మ, మోహన్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ లో లీడర్షిప్ క్వాలిటీస్ పెంచాలి

- **హెడ్ బాయ్,హెడ్ గర్ల్ ఎన్నికలు పూర్తి**

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 13 :**

సంగారెడ్డి జిల్లా :– స్టూడెంట్స్ లో లీడర్షిప్ క్వాలిటీస్ పెంచాలని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ యాజమాన్యం గంగాధర్ గౌడ్ అన్నారు. గురువారం శంకరంపేట లోని శ్రీ సాయి చైతన్య హైస్కూల్లో హెడ్ బాయ్ , హెడ్ గర్ల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే ఈ ఎన్నికల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాదని నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, మానవీయ విలువలు మరియు మంచి పౌరులుగా ఎదగడానికి అవసరమైన జీవన విలువలను అందించడం మా




లక్ష్యం అన్నారు.ఈ ఎన్నికల ద్వారా విద్యార్థులు తమ నాయకులను తామే ఎన్నుకోవడం, తమ ఓటు విలువను తెలుసుకోవడం, నాయకత్వ బాధ్యతను అర్థం చేసుకోవడం వంటి ప్రజాస్వామ్య పాఠాలను ఆచరణలో నేర్చుకున్నారు. హెడ్ బాయ్ హెడ్గార్లుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేసి స్టూడెంట్స్ లో మంచి క్వాలిటీస్ పెంచేందుకు అందరని ఎంకరేజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర్ గౌడ్ భూమేశ్వర్ గౌడ్, కరస్పాండ్ శ్రీకర్ గౌడ్, అనిరుధ్ గౌడ్, అడ్మినిస్ట్రేషన్ రసజ్ఞ, టీచర్స్,స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ

- **ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ వెలుతురు ఆగస్టు 13 :**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లాంగ్ నోట్ పుస్తకాలను గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఒక్కో విద్యార్థికి 12 నాణ్యమైన లాంగ్ నోట్ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు.నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు చదువుతుండటం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాకుండా మన ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించడం నారాయణఖేడ్ నియోజకవర్గానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను ఆయన అభినందించారు.విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ప్రతి మండల కేంద్రంలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాల కోసం నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయానికి తన సొంత నిధుల నుంచి రూ.50 వేల విలువైన పుస్తకాలను అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గతంలో కళాశాలను సందర్శించిన సమయంలో, కళాశాల నుంచి అత్యధిక మార్కులతో మొదటి ర్యాంకు సాధించే విద్యార్థికి తన తండ్రి స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి పేరుతో నిర్వహిస్తున్న పీకేఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందజేస్తామని ప్రకటించినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. తన తండ్రి జన్మదిన సందర్భంగా అక్టోబర్ 2న ఆ గోల్డ్ మెడల్‌ను అందజేస్తామని తెలిపారు.

## విద్యతోనే నిజమైన గౌరవం

సమాజంలో మంచి విలువలు, గౌరవం సాధించడానికి డబ్బు, పదవి, విద్య ముఖ్యమైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే డబ్బు, పదవి ప్రతి ఒక్కరికీ లభించకపోవచ్చని, విద్య మాత్రం ప్రతి ఒక్కరూ కష్టపడి సాధించగలిగే సంపద అని అన్నారు. విద్యతో జ్ఞానం, ఆత్మవిశ్వాసం, మంచి వ్యక్తిత్వం ఏర్పడటమే కాకుండా సమాజంలో మంచి పేరు, గౌరవం



లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులకు, గురువులకు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ కళాశాల ప్రిన్సిపాల్, సత్యనారాయణ వైస్ ప్రిన్సిపల్,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ 23వ డివిజన్ సీతారాంపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**కొత్తపల్లి 17, 18 డివిజన్లలో అమృత్ 2.0 నిధులతో బ్లాక్ ప్లాంటేషన్ ఫెన్సింగ్ పనులకు శ్రీకారం**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 13:**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 23వ డివిజన్ సీతారాంపూర్ ప్రాంతంలో సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సీతారాంపూర్ ప్రాంతంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగి, మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అనంతరం 17, 18 డివిజన్లకు సంబంధించిన అమృత్ 2.0 నిధులతో చేపట్టనున్న బ్లాక్ ప్లాంటేషన్ ఫెన్సింగ్ పనులను మేయర్ గారు ప్రారంభించారు. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు,



పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా చేపట్టుతున్న ఈ పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని ఆయన అన్నారు. మొక్కల సంరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా వాటి పెరుగుదలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజకుమార్ గారు, 17, 18వ డివిజన్ కార్పొరేటర్లు శ్రీమతి వేముల కవిత చంద్రశేఖర్ గారు, శ్రీ వాసాల రమేష్ గారు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిమ్మాపూర్ ఖండ శతాబ్ది ఉత్సవాల యువ సమ్మేళనం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 13:**

ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కొత్తపల్లిలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన యువసమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ప్రధాన వక్తలుగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భాను చందర్ జి , తడగొప్పుల శంకరయ్య జి లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు యువతే బలమైన పునాదన్నారు. యువత క్రమశిక్షణ, దేశభక్తి కలిగి ఉండాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు యువతకు ఉందని, ఇటీవల జెన్–జీ చెపట్టిన ఆందోళనలు దేశ వ్యతిరేకం కాదని, ఆ ముసుగులో దేశ వ్యతిరేక శక్తులు చొరబడి అలజడులు సృష్టించి దేశాన్ని దెబ్బ తీసే ప్రయత్నం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఆందోళనలు, నిరసనలు సంభాషణకు ఒక మార్గమని, అయితే అవి ప్రజాస్వామ్య నిబంధనల పరిధిలోనే జరగాలని కానీ, దేశ వ్యతిరేక శక్తులు ఇలాంటి విషయాల్లో తల దూర్చితే అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ,



అందుకే యువత జాగ్రత్తతో వ్యవహరించాలని వక్తలు సూచించారు. ముఖ్యంగా దేశాభివృద్ధిలో, సామాజిక మార్పులో యువత క్రమశిక్షణ, దేశభక్తితో ముందుండి దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు ఆకాంక్షించారు. యువత దేశం పట్ల అంకితభావం, మన సంస్కృతి, సంప్రదాయాలు,చారిత్రక గొప్పతనంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేవలం విద్యనే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, కష్టకాలంలో ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే నాయకత్వ గుణాలను పెంపొందించుకోవాలని సూచించారు.కుల, మత, ప్రాంతీయ భేదాలను పక్కనపెట్టి సమాజమంతా ఒక్కటే అనే భావన ను యువత కలిగి ఉండాలన్నారు.యోగా, వ్యాయామాలు, బౌద్ధిక చర్చలు ను యువత నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ (మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నివారణ), రక్తదాన శిబిరాలు సామాజిక సేవా కార్యక్రమాలలో యువత క్రియాశీలకంగా ఉండాలన్నారు.. ప్రధానంగా ఈ సమ్మేళనాలు యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచి, దేశ నిర్మాణాత్మక కార్యక్రమాలలో భాగస్వామ్యులుగా చేయాలనే సంకల్పంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ , సహకార్యవాహ మురళి , రమణ, కన్నం సాయి పాల్గొన్నారు.



# అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం



- క్యాన్సర్ పోర్టల్ లో నమోదు , రిజిస్ట్రేషన్ ప్రక్రియను అన్ని హెల్త్ ఫెసిలిటీస్ వేగవంతం చేయాలి
- నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే రెగ్యులర్గా చేస్తూ స్క్రీనింగ్, సస్పెక్ట్స్ కేసులను ఆన్లైన్లో నిరంతరం నమోదు చేయాలి NCD స్క్రీనింగ్ , సస్పెక్ట్ పెంచాలి. ఫాలో అప్ కూడా తప్పకుండా చేయాలి
- ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో అన్ని క్యాడర్ సిబ్బంది కలిసి సమిష్టిగా పూర్తి చేయాలి
- సూపర్వైజర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సిబ్బందితో సందర్శించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి
- బస్తి ప్రజలకు నాణ్యమైన నిరంతర ఆరోగ్య సేవలు అందించాలి.
- గర్భిణీ అని తెలియగానే గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయాలి.
- వైద్యాధికారులు, సూపర్ వైజరీ సిబ్బంది, క్షేత్ర స్థాయి సిబ్బంది సమయపాలన పాటించాలి.
- నాణ్యమైన ఆ రోగ్య సేవలు ప్రతి ఒక్కరికి అందించాలి
- గర్భిణీ స్త్రీల పరీక్షలు, సేవలు , వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సమర్థ వంతంగా నిర్వహించాలి.
- పిల్లలందరికీ సంపూర్ణ పూర్తి టీకాలు ఇవ్వాలి
- అన్ని రకాల మందులు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో & బస్తీ దవాఖా నాలలో అందుబాటులో ఉన్నవని తెలియజేశారు.
- అన్ని రకాల పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.
- మురికివాడాలలో (స్లమ్స్)లో నివసిస్తున్న పేద ప్రజలకు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలు అందించాలి.
- సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలి
- డా: పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవఖాన మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్ సిబ్బంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, డాటా ఎంట్రీ ఆపరేటర్సతో సమీక్ష సమావేశం ఈరోజు హరి హరా కళ భవనము , ఆడిటోరియం ,సికింద్రాబాదు లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే రెగ్యులర్గా చేస్తూ స్క్రీనింగ్ సస్పెక్ట్ కేసులను ఆన్లైన్లో నిరంతరం నమోదు చేయాలి. NCD స్క్రీనింగ్, సస్పెక్ట్ నమోదు శాతాన్ని పెంచాలి, ఫాలో అప్ కూడా తప్పకుండా చేయాలి. నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ పై క్రమం తప్పకుండా సర్వే చేసి లబ్ధిదారులకు ఆరోగ్య సేవలు అందించాలని , వారికి సంబంధించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రతిరోజు క్షేత్ర స్థాయిలో సందర్శించి మన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి తెలియజేశారు. వివిధ జాతీయ , రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సూచికల వారిగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల అమలులో వేగం పెంచి సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు,ఆరోగ్య సిబ్బంది, సూపర్వైజర్ సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, గర్భిణీల సంరక్షణ,సేవలు, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గునియా పై ఇంటింటి ఆరోగ్య సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కు వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిరంతర వైద్య సేవలు అందించాలి అని కోరారు. అలాగే ఆరోగ్య సేవల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారూ ఓపి సేవలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4 గంటలకు నిర్వహించాలని కోరారు. సూపర్ వైజరీ సిబ్బంది తప్పకుండా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి ఫీల్డ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ మన ఆరోగ్య కార్యక్రమాల ఇండికేటర్స్ సకాలంలో పూర్తయ్యేటట్టు, చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు, సూపర్వైజర్స్ ఇబ్బంది అలసత్వము వహించకూడదు అని కోరారు. HMIS మరియు MCH పోర్టల్ లో ప్రతిరోజు సమాచారను నమోదు చేయాలి. ప్రతి ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వారిగా సమీక్షించడం జరిగింది. ఈ సమీక్షలలో లక్ష్యాలు సాధించని ప్రగతిపై 15 రోజుల లోపు లక్ష్యాల ప్రగతి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా:అనిత , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా:సాయిబాబా , శ్రీ కళా , ఆశ్రిత రెడ్డి , సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ , జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, ఇంచార్జ్ మలేరియా అధికారి ఆంజనేయులు,పాల్గొని వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హాజరైన మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్ సిబ్బంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనలు, మార్గదర్శకాలు దిశా నిర్దేశం చేశారు.



# చొప్పదండి, తిమ్మాపూర్ లో ఘనంగా 'హర ఘర్ తిరంగా' ర్యాలీ

- జాతీయ స్ఫూర్తిని చాటిన బిజెపి శ్రేణులు
- తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం..

**చొప్పదండి వెలుతురు ఆగస్టు 13:**

హర్ గర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున చొప్పదండి పట్టణ , తిమ్మాపూర్ భారతీయ జనతా పార్టీ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తిరంగా ర్యాలీల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా ర్యాలీలు కొనసాగాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం 2022 నుండి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తుచేశారు. ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి, జాతీయ జెండాతో ప్రతి పౌరుడికి గల బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేడుక ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేవలం అధికారిక వేడుకలకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరూ జాతీయ జెండాతో ప్రత్యక్షంగా మమేకం కావాలనే లక్ష్యంతో ఈ అభియాన్ కొనసాగుతోందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను వారి త్యాగాలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలనీ , ప్రతి ఇల్లు, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలపై మువ్వన్నెల జెండాను గర్వంగా ఎగరవేయాలని కోరారు. 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను యువత, విద్యార్థులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో భారీ ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జాతీయ పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరిలో సమైక్యతను, సమగ్రతను చాటిచెప్పడంతో పాటు భావితరాలకు జాతీయ చిహ్నాల పట్ల గౌరవం, దేశం పట్ల బాధ్యతను పెంపొందించే మహత్తర కార్యక్రమంగా 'హర్ ఘర్ తిరంగా' చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం ఇంచార్జి రాష్ట్ర కార్యదర్శి ఓ బి సి మోర్చా రాజు అడిచెర్ల , చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ,8 వ వార్డు కౌన్సెలర్ రాజన్నల రాజు, 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ-కుమార్ ,జిల్లా యువమోర్చా అధ్యక్షులు సంగ నరేష్,జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మంచికట్ల మల్లేష్ చల్ల అనుష్, పెంచికల రమాదేవి, గంగు సంపత్, మనీష్ రెడ్డి, అమరగొండ తిరుపతి, అశోక్, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, వివిధ విద్యాసంస్థల నుండి విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలంలో జరిగిన తిరంగా ర్యాలీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ , ముప్వరపుసంపత్ , బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్ , వేల్పుల ఓదెలు , పాకకుల చోక్కయ్యలతోపాటు ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కొత్తపల్లి రూరల్ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**కొత్తపల్లి వెలుతురు ఆగస్టు 13:**

కొత్తపల్లి రూరల్ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ.. గురువారం రోజున దేశభక్తిని చాటేలా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో బిజెపి సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు పాల్గొని మాట్లాడారు. దేశభక్తి భావనను పెంపొందించడానికి, ప్రజల్లో జాతీయ ఐక్యతను చాటడానికే ప్రతి ఏటా భారత ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా అభియాన్ అభియాన్ పేరిట ప్రోగ్రాం నిర్వహిస్తుందని తెలిపారు.,దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకం మన జాతీయ గౌరవానికి, సార్వభౌమత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా దేశం కోసం అందరూ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు.ఈ ర్యాలీలో జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. "భారత్ మాతా కీ జై" నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి సర్పంచులు నునుగొండ మానస ప్రవీణ్, కోమటిరెడ్డి అంజనీ కుమార్, ఉప సర్పంచ్లు కట్ల వెంకటేష్, అరె నరేష్ గౌడ్ మండలంలోని వార్డ్ మెంబర్స్ మరియు జవ్వాజి రమేష్ కడార్ల రతన్ వేముల అనిల్ కుమార్ సోమినేని కర్ణాకర్ నలువాల మహేష్ నేరెళ్ల గంగారం జిందం సుకుమార్ ఇల్లెందుల ఆనంద్ గోడిసెల రంజిత్ గౌడ్ మెరుగు మల్లేశం రాచకొండ అనిల్ తదితరులతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## నేడే మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ

- భారీగా తరలి వెళ్ళనున్న హిమాయత్ నగర్ డివిజన్ నాయకులు
- ప్రోగ్రాం పైకాంగ్రెస్ నాయకుల సమీక్ష

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున అట్టహాసంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి హిమాయత్ నగర్ డివిజన్ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివెళ్లేలా . డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తన క్యాంప్ కార్యాలయంలో డివిజన్ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించబోయే ఈ విగ్రహాల వేడుకకు డివిజన్ నుంచి శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జి. రామన్ గౌడ్, జ్ఞానేశ్వర్, రాజేంద్రప్రసాద్, ప్రియరాజ్, మన్మోహన్, మహేష్, జాకీ (Zaki), జైస్వాల్, మన్సూర్, సర్ఫరాజ్, నదీమ్, కిరణ్, ఉజ్వల్ పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్

**మోత్కూర్, ఆగష్టు 13,వెలుతురు :**

గురువారం నాడు మోత్కూర్ మున్సిపాలిటీ కమీషనర్ గోల్కొండ నర్సయ్య మున్సిపాలిటీ పరిధి కొండగడప లోని మూడు, నాలుగు వార్డులు , బుజిలాపురంలో 5 వ వార్డు , 10 వ వార్డు ల్లో బోనాల పండుగ ఏర్పాట్ల పై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు . కమీషనర్ వెంట కౌన్సిలర్లు కొండా శోభ సోమల్లు, మొగుళ్ల అనురాధ , వార్డు ఆఫీసర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## భారత దేశ నమూనాలో క్రిష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 13:**



ఈ నెల 15 న జరుగబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గురువారం వినూత్నంగా తమ పాఠశాల ప్రాంగణంలో భారత దేశ నమూనాను ప్రదర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులచే వినూత్నంగా నిర్వహించిన భారత దేశ నమూనా ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది.వినూత్నంగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి అభినందించారు.

## పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 13:**

కుంట్లూర్లోని పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. మల్కా నవీన్, మేనేజ్మెంట్ ప్రతినిధి బెరెల్లి కమలాకర్ రావు, డైరెక్టర్ జేబీవీ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ డా.ఎం.బి. రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ డా. ఆర్. ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి ప్రాధాన్యతను తెలియజేసేలా బోనాల వేడుకలను నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.



## దళిత స్వావలంబనను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత మహిళలకు ఆర్థిక చేయూత అందించాలి

- డీహెచ్పీఎస్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

తెలంగాణలో దళిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, వారికి నేరుగా ఆర్థిక చేయూత అందించాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కె యేసురత్నం , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి కొమురెల్లి బాబుతో కలిసి గురువారం రోజున హిమాయత్ నగర్ రాజ్ బహదూర్ గౌర్ హాల్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మారూపాక అనిల్ కుమార్ . మాట్లాడుతూ దళిత మహిళలు సామాజిక వివక్షతో పాటు ఆర్థిక అసమానతలను కూడా ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి స్వయం ఉపాధి, వ్యాపారం, వ్యవసాయం, పశుపోషణ, చిన్నతరహా పరిశ్రమలు వంటి రంగాల్లో అవసరమైన ఆర్థిక వనరులు అందడం లేదన్నారు.ఎన్నికల సమయంలో దళితుల అభివృద్ధి, సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా చూడకుండా ఆస్తి, ఆదాయం, ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా స్వతంత్రులుగా తీర్చిదిద్దే విధానాన్ని అమలు చేయాలని కోరారు.దళిత మహిళలకు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీలు, స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, చిన్న పరిశ్రమలకు పెట్టుబడి, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అన్నారు. భూమి ఉన్న దళిత మహిళలకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి, సాగునీరు, పరికరాలు అందించాలని కోరారు.అదేవిధంగా భూమిలేని దళిత మహిళలకు భూమి, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సహాయం కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత మహిళల కోసం ప్రత్యేక 'ఆర్థిక స్వావలంబన పథకం' రూపొందించి, ప్రతి అర్హత కలిగిన మహిళకు జీవనోపాధి ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలని అన్నారు.దళిత ఉప ప్రణాళికలో మహిళలకు ప్రత్యేక కేటాయింపులు చేసి, ఆ నిధులను పూర్తిస్థాయిలో దళిత మహిళల అభివృద్ధికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, స్వయం ఉపాధి, ఆస్తి హక్కుల విషయంలో దళిత మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు."దళిత మహిళల ఆర్థిక స్వావలంబన లేకుండా దళిత సమాజం సంపూర్ణ అభివృద్ధి సాధించదు. దళిత మహిళలకు ఆర్థికంగా నిలబడే అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత" అని మారుపాక అనిల్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే దళిత మహిళల కోసం ప్రత్యేక ఆర్థిక సాధికారత ప్యాకేజీని ప్రకటించి అమలు చేయాలని డీహెచ్పీఎస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే దళిత మహిళలను సమీకరించి హక్కుల కోసం ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నేడు అభినందన సభ

- **ముఖ్య అతిథులుగా హాజరుకానున్న జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, నాయకులు**

**బొల్లారం వెలుతురు ఆగస్టు 13:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పటాన్ చెరు డివిజన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని అభినందిస్తూ నేడు ప్రత్యేక అభినందన సభను డివిజన్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీలంకోటి సురేందర్, జాతీయ కౌన్సిల్ మెంబ ర్ ఏడుదొడ్ల సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. డివిజన్ అధ్యక్షులుగా బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ సత్యం ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సీలంకోటి సురేందర్ నూతన కమిటీని అభినందించి, జర్నలిస్టుల సమస్యలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం పై దిశానిర్దేశం చేయను న్నారు. పాత్రికేయుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొననున్నారు. పటాన్‌చెరు డివిజన్‌లో టిడబ్ల్యూజేఎఫ్‌ను మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ కృషి చేయాలని సూచించనున్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గాలివీటి రామకృష్ణ,చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి బొంతపల్లి ఎల్లన్న ఉన్నారు.



## బొల్లారంలో వెల్లువెత్తిన దేశభక్తి..
## ఇళ్లకు తిరిగి 500 జాతీయ జెండాలు పంచిన బీజేపీ నాయకులు

**బొల్లారం వెలుతురు ఆగస్టు 13:**

మన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై సగర్వంగా ఎగరాలన్న దేశ ప్రధానమంత్రి పిలుపును స్ఫూర్తిగా తీసుకుని బొల్లారం 272 డివిజన్‌లో హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం డివిజన్ లోని ప్రతి వీధిలోనూ ప్రతి ఇంటింటికీ తిరిగి జెండాలను పంపిణి చేసారు. "మన జెండా.. మన గర్వం" అని చాటుతూ దేశం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని నింపేందుకు 500 జాతీయ జెండాలను ఉచితంగా అందజేశారు.ఈ ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు చేసిన 'భారత్ మాతా కీ జై' నినాదాలతో బొల్లారం వీధులన్నీ



దేశభక్తితో మార్మోగాయి. ఉచితంగా జెండాలు అందుకున్న స్థానిక ప్రజలు ఎంతో గర్వంగా, సంతోషంగా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ గొప్ప దేశభక్తి కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీ యశ్వంత్, జనరల్ సెక్రెటరీ అఖిల్ , మరియు ప్రముఖ నాయకులు కిషోర్, సురేందర్ లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## అబిడ్స్‌లో సినీ నిర్మాత బొమ్మకు మురళీ కారు బీభత్సం : వీడియో

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

అబిడ్స్‌లో సినీ నిర్మాత బొమ్మకు మురళి కారు బీభత్సం సృష్టించింది. నడుచుకుంటూ వెళ్తున్న మహిళను మురళి కారు డ్రైవర్ ఢీకొట్టాడు. ఈప్రమాదంలో మహిళ కాలు ఫ్రాక్చర్ అయింది. యాక్సిడెంట్ చేసిన డ్రైవర్‌ను చంపుకోండి అంటూ బొమ్మకు మురళి దురుసుగా సమాధానమిచ్చాడు. తీవ్ర గాయపడిన క్షతగాత్రురాలిని స్థానికులు ప్రైవేట్




హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ కోసం డబ్బులు చెల్లించాలని బాధితురాలి కుటుంబ సభ్యులు నిర్మాతను కోరారు. కారు తనదే కానీ డబ్బులు ఇవ్వనంటూ...

యాక్సిడెంట్ చేసిన డ్రైవర్‌ను చంపుకోండి అంటూ బొమ్మకు మురళి దురుసుగా సమాధానమిచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




## ఆగస్టు 25న జానపద జన జాతర




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

అంతర్జాతీయ జానపద దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కళానిలయం హాల్లో జానపద జన జాతర 2026 ఉదయం 10:00 నుండి రాత్రి 6 గంటల వరకు నిర్వహించబడుతున్నది. ఈ సందర్భంగా ప్రపంచ జానపద దినోత్సవ జానపద జన జాతర 2026 గోడపత్రికను ఈ రోజున అనగా 13 ఆగస్టు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రంలో కళాబంధు డాక్టర్ పి అనుహ రెడ్డి అదేవిధంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం గౌరవ అధ్యక్షులు జి రాములు గారు ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో టిపిఎస్కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు కొవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ ప్రధాన సలహాదారుడు కవి విశ్లేషకులు చినుకు పీఎం మూర్తి పాల్గొంటున్నారు. వీరితో పాటు నాట్య గురువులు చిన్న జీయర్ స్వామివారి ఆశ్రమ నాట్యాచార్యులు శ్రీ ఘంటసాల పవన్ కుమార్ సింహనందిని కూచిపూడి నాట్యాచార్యులు టి వరుణ్ శర్మ కూచిపూడి గురువులు లక్ష్మీ సౌజన్య, రవళి రమేష్, కే రామలక్ష్మి యోగ గురువులు జి లావణ్య కోలాటం గురువులు పి లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ సినీ టీవీ సీరియల్స్ నిర్మాత కళాబంధు డాక్టర్ పి.అనుహ రెడ్డి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం గౌరవాధ్యక్షులు జి రాములు ప్రసంగించారు.

**కళాబంధు డాక్టర్ పి .అనూహ్య రెడ్డి :**

సర్వ కళలకు ప్రాణమైన జానపద కళ లేనిదే ప్రపంచంలో శాస్త్రీయ సంప్రదాయ కళలు పురుడు పోసుకోలేదు. అటువంటి జానపద కళ దినోత్సవాన్ని జానపద జన జాతర 2026 పేరిట సకల కళల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడంలో,తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ముందుకు రావడాని ప్రత్యేకించి అభినందిస్తున్నాను. అందుకు వారు ఉచితంగా సుందరయ్య విజ్ఞాన కేంద్ర వేదికను ఏర్పాటు చేయడం కళాకారులు చేసుకున్న పుణ్యం. టీపీఎస్కే నిర్ణయాన్ని ఆహ్వానిస్తూ కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తున్నాం. గత దశాబ్దం పైగా కోవిదా సహృదయ ఫౌండేషన్ కుటుంబంలో భాగస్వామ్యమైన కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ, అసోసియేషన్ మొదలగు సంస్థలు నిర్విరామంగా నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యాచరణలో భాగంగా జానపద నృత్య సంగీత కళలను ప్రోత్సహించటంతో పాటు భారతదేశ ప్రసిద్ధికెక్కిన సాంప్రదాయ శాస్త్రీయ నృత్య కళలను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లడం నాకెంతో గర్వంగా ఉంది. ఇందులో నా స్వార్థం ఉంది అదేమిటంటే భారతీయ నాట్య కళాకారులు ఈ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా నేను పనిచేయాలన్నది నా స్వార్థం. అందుకోసం ఒక జానపద యూనివర్సిటీ గుర్తింపు కళాకారులకు రావాలని అంతేకాకుండా నా శక్తికి మించి వారికి సహకరించాలని భావించి నేను ఆంధ్రప్రదేశ్ నాగార్జున యూనివర్సిటీ తో ఒక ఒప్పందాన్ని చేసుకున్నాను. అదేవిధంగా తెలంగాణలో కూడా జోహార్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కి సంబంధించిన యూనివర్సిటీతో కూడా ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమం ముగింపుకు వచ్చింది. ఈ సంస్థ ద్వారా గురువులకు, కళలను అభ్యసిస్తున్న కళా విద్యార్థులకు నా శక్తివంచన లేకుండా సహకరించాలని ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాను. ఇప్పటికే అనేక సామాజిక సేవలతో పాటు కళాకారులకు ప్రధానంగా పేద కళాకారులకు హితోదికంగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నాను. అందులో వృద్ధ కళాకారులకు దీర్ఘకాలిక అనారోగ్యానికి గురి అయిన వారికి వైద్య సౌకర్యాన్ని, పేదింటి ఆడపిల్లల పెళ్ళిలలో వివాహ సంబంధమైన కొంత సామగ్రిని నేను క్రమం తప్పకుండా అందిస్తున్నాను. ఇది సరిపోదు ప్రభుత్వాలు ముందుకు వచ్చి కళాకారులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,60 ఏళ్లు పైబడిన వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యము నివాస సౌకర్యము కల్పించాలని, వృత్తి కళాకారులుగా ఉన్న కుటుంబ పిల్లలకు ఉచిత విద్య వసతిని కల్పించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న కల్చరల్ విభాగాలు ప్రత్యేకంగా జానపద వృత్తి కళాకారుల కమిషన్ నియమించి తద్వారా వెనకబడిన పేద కళాకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ కళలో నిలబడడానికి కావలసిన మేకప్ ఆహార్యం ప్రయాణ ఖర్చులు ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అదేవిధంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని దేవాలయాలలో జానపద వృత్తి కళాకారులకు సాంప్రదాయ శాస్త్రీయ కళాకారులకు ప్రదర్శనలను నిర్వహించడానికి తగిన అనుమతులు ఇచ్చి వారికి తగిన పారితోషికం తో పాటు దినసరి భత్యం వసతి సౌకర్యం ప్రయాణ ఖర్చులు ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు ప్రభుత్వానికి చెప్పడమే కాకుండా నా వంతు కార్యక్రమంగా ఆగస్టు 25న పేద జానపద గురువులకు జీవిత బీమా వైద్య కన్సల్టెన్సీ కల్పించడంలో మా సంస్థ కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను. మా సంస్థ తరపున గురువులందరికి గుర్తింపు కార్డులను ఇవ్వదల్చానని అలాగే నాగార్జున యూనివర్సిటీ ద్వారా నిర్వహించబడే కార్యక్రమాలలో కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీకి అనుసంధానంగా ఉండే అన్ని సంస్థలకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు అదేవిధంగా జానపద నృత్య కళాకారులకు అందుబాటులో లేని సినీ టీవీ రంగాలలో అవకాశం కల్పించడానికి సిద్ధంగా ఉన్నాను. ఈనెల 17వ తేదీన మా స్టూడియోలో నచ్చే కళాకారుల ఎంపిక కోసం 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయసుగల నృత్య కళాకారులకు ఈనెల 27 28 29 తేదీలలో నిర్మించబడుతున్న సినిమాలో అవకాశం కల్పిస్తూ షూటింగ్ నిర్వహించదల్చాం కావున ఆసక్తి కలిగిన వివిధ నృత్య కళాకారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని అన్నారు.



# వనపర్తిలో వైభవంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

- 90 మీటర్ల భారీ జాతీయ జెండాతో వీధుల్లో సందడి చేసిన విద్యార్థులు
- ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జి బొక్క బాల్ రెడ్డి
- అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న 2500 పైచిలుకు విద్యార్థులు, భాజపా నాయకులు

**వనపర్తి వెలుతురు ఆగస్టు 13:**

గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జి శ్రీ బొక్క బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వనపర్తి పట్టణంలో సాగిన ఈ భారీ తిరంగా యాత్రలో 2,500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు, భాజపా నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 90 మీటర్ల భారీ జాతీయ జెండాను చేతులతో పట్టుకుని విద్యార్థులు వనపర్తి పట్టణ వీధుల్లో ఊరేగింపుగా రావడం విశేషంగా నిలిచింది. పట్టణ వీధులన్నీ భారత్ మాతాకీ జై నినాదాలతో ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఇంచార్జి శ్రీ బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశంలోని ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం నుండి బూత్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను మరియు దేశభక్తిని ప్రతి ఒక్కరిలో పెంపొందించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

**హాజరైన ముఖ్యాధికారులు & నాయకులు:**

ఈ వైభవమైన కార్యక్రమంలో బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జెడ్పి మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ బచ్చు రాము, రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి, బి. శ్రీశైలం, రాము న్న గారి వెంకటేశ్వర రెడ్డి, కేతూరి బుద్ధన్న పాల్గొన్నారు. అలాగే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పనలతో పాటు వివిధ జిల్లాల పదాధికారులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తిరంగా ర్యాలీ ఘన విజయం విద్యార్థులు, యువతకు హృదయపూర్వక అభినందనలు

**ఎంపీ ఈటల రాజేందర్**

**కుత్బుల్లాపూర్ వెలుతురు ఆగస్టు 13:**

భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ ఘన విజయం సాధించింది. IDPL X రోడ్ నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో సుమారు 4,000 మంది విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ దేశభక్తిని చాటారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ గారు, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ డి. గిరి వర్ధన్ రెడ్డి గారు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ర్యాలీకి మరింత ఉత్సాహాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎస్. మల్లారెడ్డి గారు, కొల్లి మాధవి గారు, తాదూరి శ్రీనివాస్, కాంతారావు, శేఖర్ యాదవ్, రావుల శేషగిరి, విఘ్నేష్, నల్ల జై శంకర్ గౌడ్, వేముల రమేష్, గారిగే శేఖర్, పులి బలరాం, సుబ్బారావు, నందనం దివాకర్, రాజా సదానందం, రాజేష్ చారి, ఝాన్సీ, నాగదీప్, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీనాథ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.ర్యాలీలో విద్యార్థులు, యువత



చూపిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి అభినందనీయం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి, యువతకు హృదయపూర్వక అభినందనలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ర్యాలీ విజయవంతం కోసం కృషి చేసిన బీజేవైఎం వాలంటీర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ సమిష్టి కృషి వల్లే ఈ తిరంగా ర్యాలీ ఇంత ఘన విజయాన్ని సాధించింది.

## కొండగట్టు హుండీల్లో టాయ్ మనీ

**కొండగట్టు వెలుతురు ఆగస్టు 13:**

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ హుండీల లెక్కింపులో బొమ్మ కరెన్సీ(టాయ్ మనీ) లభించడంతో సిబ్బంది ఆశ్చర్యపోయారు. 500 రూపాయల నోట్ల 5 కట్టలతో పాటు ఒక 200 రూపాయల నకిలీ నోటును గుర్తించారు. బ్యాంకు అధికారులు నకిలీగా నిర్ధారించడంతో దాన్ని ఆలయ సిబ్బంది చించివేశారు. తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి వచ్చిన పిల్లలు టాయ్ మనీ నోట్ల కట్టలను హుండీలో వేసి ఉంటారని ఆలయ అధికారులు భావిస్తున్నారు. వాటిని మళ్లీ హుండీలోనే వేసి భద్రపరిచినట్లు వారు తెలిపారు.



## రేషన్ కోసం ఏటీఎం.. ఎలా పనిచేస్తుందంటే?

**ఛత్తీస్గఢ్ వెలుతురు ఆగస్టు 13:**

ఛత్తీస్గఢ్ ప్రభుత్వం దేశంలోనే తొలి ధాన్యం ఏటీఎంను వైశాలీ నగర్ లో బుధవారం ప్రారంభించింది. ఎమ్మెల్యే రికేష్ సేన్ ఈ ఆటోమేటెడ్ ఏటీఎంను ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డ్ లేదా ఆధార్ నంబర్, బయోమెట్రిక్ ద్వారా ధాన్యం పొందవచ్చని చెప్పారు. ఇది 24/7 అందుబాటులో ఉండి, రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచుతుందని.. డీలర్లు, మధ్యవర్తుల దోపిడీని తగ్గిస్తుందని వెల్లడించారు.



## యువ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

- సీఐటీయూ యంగ్ వర్కర్స్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఎస్. మహిపాల్ పిలుపు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు యువ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ యంగ్ వర్కర్స్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఎస్. మహిపాల్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ క్లస్టర్ సీఐటీయూ యంగ్ వర్కర్స్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో “సామ్రాజ్యవాదాన్నవ్యతిరేకిద్దాం–ప్రజాస్వామ్యాన్ని కాపాడు కుందాం” అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా యువ కార్మికులపై పని భారం పెరుగుతుండగా, మరో వైపు వేతనాలు తగ్గుతున్నాయని మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే సంఘటితంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యంగా పోరాడినప్పుడే కార్మిక వర్గం తన హక్కులను సాధించుకోగలదని పేర్కొన్నారు. యువ కార్మికులు ప్రస్తుత పరిస్థితులను అర్థం





చేసుకుని కార్మిక ఉద్యమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. సామ్రాజ్యవాద విధానాల ను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. సెమినార్‌లో సీఐటీయూ నాయకులు, యువ కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ట్రిబ్యునల్‌లో అప్పీళ్ల విచారణ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

గురువారం రోజున పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా నా బాధ్యతల్లో భాగంగా, వివిధ జిల్లాల గౌరవ కలెక్టర్లచే పదవి నుండి తొలగించబడిన సర్పంచులు దాఖలు చేసిన అప్పీళ్లపై విచారణ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ మెంబర్ నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, ఈ విచారణ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ శ్రీ సూదిని రామిరెడ్డి గారు, ట్రిబ్యునల్ మరో సభ్యులు శ్రీ బాస వెంకట వేణుగోపాల్ యాదవ్ గారు మరియు నేను పాల్గొని, అప్పీలుదారులు మరియు ప్రతివాదుల తరఫు న్యాయవాదుల వాదనలు విన్నాము. సర్పంచులు తమ పదవీ కాలంలో ఎదుర్కొన్న అంశాలు, వారిపై వచ్చిన ఆరోపణలు, సంబంధిత అధికారుల ఆదేశాలు, అలాగే అప్పీళ్లలో పేర్కొన్న




కారణాలను సమగ్రంగా పరిశీలిస్తూ విచారణ కొనసాగించడం జరిగింది. ట్రిబ్యునల్ సభ్యులుగా, సంబంధిత రికార్డులు, ఆధారాలు మరియు ఇరుపక్షాల వాదనలను నిష్పక్షపాతంగా పరిశీలించి, చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకోవడం మా ప్రధాన బాధ్యత.

## సచివాలయంలో వ్యవసాయ, సహకార , అనుబంధ శాఖలపై మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్స్ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సమావేశానికి వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ (APC) & ప్రభుత్వ కార్యదర్శితో పాటు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు అనుబంధ శాఖల పరిధిలోని అన్ని శాఖాధిపతులు (HODs) హాజరయ్యారు.శాఖల వారీగా ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలు, పథకాల అమలు, రైతులకు అందుతున్న సేవలు, పెండింగ్ అంశాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై గౌరవ



మంత్రి సమీక్షిస్తున్నారు.రైతుల సంక్షేమాన్ని మరింత మెరుగుపరిచే విధంగా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచిస్తున్నారు.



# పంద్రాగస్టు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి
- విద్యుత్, త్రాగునీరు, ఇతర సదుపాయాలు సమకూర్చాలి
- అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి
- శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేసిన రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్









**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.శనివారం గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగే ప్రాంతాన్ని గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.వర్షాకాలం నేపథ్యంలో కార్యక్రమంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు, వాటర్‌ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, బారికేడింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు, ప్రజల సీటింగ్ సామర్థ్యం, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లను ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు.కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కలగకుండా అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేజీ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందున ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనంలో వచ్చే పిల్లలకు ఒక లైజనింగ్ అధికారి తప్పనిసరిగా ఉండేలా చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పంద్రాగస్టు రోజున గౌరవ ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పక్కాగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రికి సమర్పించే పోలీసుల గౌరవ వందనం, పోలీస్ కవాతును ఆయన ఉన్నతాధికారులతో కలిసి వీక్షించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, సమాచార శాఖ కమిషనర్ జి. ముకుంద రెడ్డి, అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, సీపీ సజ్జనార్, అడిషనల్ సీపీ తప్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఇంటెలిజెన్స్ ఓఎస్డీ కమలాసన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డి, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, చీఫ్ ఇంజనీర్ రాధా కిషన్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జయ రామమూర్తి, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న, ఆర్డీవో రామకృష్ణ, డీఈఓ యాదయ్య, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బి కేటగిరి గడువు పెంపు వెనుక ఉన్న మతలబు ఏంటో TGCHE పలకమండలకే తెలియాలి

**బీసీ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ అనంతుల రామ్మూర్తి గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**



తెలంగాణలో ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్యా కోర్సులలో బి కేటగిరి (యాజమాన్యం కోట) ప్రవేశాల గడువును పగడించడం వలన అర్హులైన విద్యార్థులకి అన్యాయం జరుగుతుంది అని TGCHE మీద రామ్మూర్తి గౌడ్ మండిపడ్డారు.మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం గతనెల 28వ తేదీ నాటికే ముగియాల్సిన ప్రవేశాల ప్రక్రియను గడువు తీరకముందే రాత్రికి రాత్రే ఆగస్టు 17 వరకు మూడుసార్లు పొంగించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో కుమ్మక్కు ప్రతిభవంతులైన విద్యార్థులకి సీట్లు దక్కకుండా చేస్తున్నారని మండిపడ్డారు.ఈ చర్యలు జీవో నెంబర్ 74 నిబంధనలను కలరయడమే అని అన్నారు. ప్రభుత్వం ఈ విషయం పై స్పందించి అర్హులైన విద్యార్థులకి న్యాయం చేయాలని రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## అవయవ దానంపై మరింత అవగాహన కల్పిద్దాం: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**ఆంధ్రప్రదేశ్ వెలుతురు ఆగస్టు 13:**

ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా,మరొక మానవునికి జీవన దానాన్ని అందించగల ఒక నిర్ణయం అపారమైన శక్తిని ఇస్తోందనే విషయాన్ని మనం గుర్తించాలని ఏపీ డిప్యూటీ పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అవయవ దానంపై మరింత అవగాహనను కల్పిద్దామని పేర్కొన్నారు. దాతలుగా మారడానికి అవగాహనతో కూడిన నిబద్ధతను కనబరిచేలా ఎక్కువ మంది పౌరులను ప్రేరేపిద్దామని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. జీవితాన్ని దానం చేయాలని.. ఆశను ఇవ్వండి, ప్రాణాలను కాపాడండి అని పిలుపునిచ్చారు.

## పాలమూరు ప్రాజెక్టులపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్

- లోకాయుక్తకు ఫిర్యాదు పేరుతో రాజకీయ డ్రామా వద్దు.. ఆరోపణలు నిరూపిస్తే చర్యలకు సిద్ధం: మంత్రి వాకిటి శ్రీహరి

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 13:**



కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ మాజీ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేయడం సరికాదని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేందుకు రాజకీయ దుష్ప్రచారం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు.

**భూసేకరణలో అవకతవకలు జరిగితే ఆధారాలతో నిరూపించాలి**

కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణలో నకిలీ పాసు పుస్తకాలు, బోగస్ పట్టాలు సృష్టించి అక్రమంగా పరిహారం చెల్లిస్తున్నారని ఆరోపిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు అందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని మంత్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారమే భూసేకరణ, పరిహారం ప్రక్రియను నిర్వహిస్తోందన్నారు.నిజంగా ఎక్కడైనా అక్రమం జరిగితే సంబంధిత అధికారులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన విషయాన్ని రాజకీయ ప్రచారంగా కాకుండా చట్టపరమైన ప్రక్రియగా ఎదుర్కొంటామని అన్నారు.

**నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

ఎత్తిపోతల పథకం వల్ల భూములు కోల్పోయే రైతులు, నిర్వాసితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందుతుందని, అనర్హులకు ఒక్క రూపాయి కూడా దక్కకుండా వ్యవస్థను పర్యవేక్షిస్తామని చెప్పారు.

నిర్వాసితుల జాబితాలో మార్పులు జరిగాయని ఆరోపణలు చేస్తున్న వారు ఆ మార్పులకు సంబంధించిన అధికారిక రికార్డులను ప్రజల ముందు ఉంచాలని కోరారు.

ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం ద్వారా సమస్యకు పరిష్కారం లభించదని, వాస్తవాలు ఉంటే విచారణ సంస్థల ముందు ఉంచాలని సూచించారు. ప్రభుత్వం చట్టబద్ధమైన విచారణలకు ఎప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.

**ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై నిపుణులే నిర్ణయిస్తారు**

కొడంగల్ ఎత్తిపోతల పథకం అసాధ్యమని, పైపుల ద్వారా నీటిని తరలించడం కష్టమని మాజీ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి కొట్టిపారేశారు. ప్రాజెక్టుల సాంకేతిక సాధ్యాసాధ్యాలను రాజకీయ నాయకుల అంచనాలతో కాకుండా నిపుణుల సాంకేతిక నివేదికలు, డిజైన్లు, అనుమతులు నిర్ణయిస్తాయని చెప్పారు.ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు, సాంకేతిక అంశాలపై సందేహాలు ఉంటే సంబంధిత శాఖల వద్ద వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులను రాజకీయ కారణాలతో అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.

**కమిషన్ల ఆరోపణలు నిరాధారం**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్ట్ సంస్థలు, కాంగ్రెస్ నాయకులపై కమిషన్ల ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని వాకిటి శ్రీహరి అన్నారు. అవినీతి జరిగిందని చెబుతున్న వారు ఒక్కో ఆరోపణకు ఆధారాలు చూపాలని, నిరూపిస్తే విచారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

**రాజకీయ ఆరోపణలకు కాకుండా ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

మాజీ ఎమ్మెల్యేలు పదేపదే ఆరోపణలు చేయడం వల్ల రైతులకు న్యాయం జరగదని, వాస్తవ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. భూసేకరణలో అర్హులైన రైతులకు న్యాయం చేయడం, ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు.

"ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సులువు. కానీ ఆరోపణలకు ఆధారాలు చూపడం బాధ్యత. అవినీతి జరిగిందని నిరూపిస్తే చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆధారాలు లేకుండా రాజకీయ ఆరోపణలు చేసి రైతులను, ప్రజలను అయోమయానికి గురిచేయడం మానుకోవాలి. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

## ఏపీలో కొత్త జిల్లా పరిషత్లు!

**అమరావతి వెలుతురు ఆగస్టు 13:**

ఆంధ్రప్రదేశ్లో స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అక్టోబర్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. కొత్త జిల్లాల నేపథ్యంలో 15 కొత్త జిల్లా పరిషత్ల ఏర్పాటుకు పంచాయతీరాజ్శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీంతో మొత్తం 28 జిల్లా పరిషత్లు ఏర్పడనున్నాయి. ఇక సెప్టెంబర్ 24తో జెడ్పీ చైర్పర్సన్లు, జడ్పీటీసీల పదవీకాలం ముగియనుంది.



## భువనగిరి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన ప్రమాదం పట్ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

- ప్రమాద ఘటనలో ఒక బాలిక మృతి చెందిన విషయం తెలిసి చలించిపోయిన మంత్రి
- బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా,వ్యక్తి గతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ప్రమాదం పై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ప్రమాదానికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ ను ఆరా తీశారు**

భువనగిరి పట్టణంలోని బగాయత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో

పిల్లలకు ఆటల పోటీలు నిర్వహిస్తుండగా..చెట్టు కొమ్మ విరిగి ప్రమాదవశాత్తు విద్యార్థినిల పై పడడంతో ఆరుగురు విద్యార్థినిలకు గాయాలయ్యాయని,అందులో ఒక బాలికకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయిందని మంత్రికి వివరించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని,మంత్రి ఘటనపై విచారణకు ఆదేశించారు.బాలిక మృతి విషయం తెలిసి తీవ్రంగా చలించిపోయిన మంత్రి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా, వ్యక్తి గతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.క్షతగాత్రులైన మిగతా విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. గాయపడిన చిన్నారులు త్వరగా కోలుకోవాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేనివారికి ప్రభుత్వంలో కీలక పదవులు







- ప్రతిపక్షంలో ఉన్నా  నేనెప్పుడూ ప్రజల పక్షమే
- ఉన్నది ఉన్నట్లు మాట్లాడే నైజం నాది
- దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి సిద్ధం కావాలి
- అందుకు ఏపూరి సోమన్న లాంటి కళాకారులు గజ్జ కట్టాలి...  నేను రుమాలు చూడతా... ప్రజల్లోకి వెళదాం
- రేవంత్ రెడ్డి సర్కార్ మంచి చేస్తే మంచంట..  తప్పు చేస్తే తప్పని అంటా
- తెలంగాణ వచ్చాక కూడా పేదలకు న్యాయం జరగలేదు
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రముఖ కళాకారుడు ★ఏపూరి సోమన్న 25 ఏండ్ల పాటల ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ★ సభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికార పక్షంలో ఉన్నా ... ప్రతిపక్షంలో ఉన్నా నేనెప్పుడూ ప్రజల పక్షమే.

ఉన్నది ఉన్నట్లు మాట్లాడే నైజం నాది.

దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి సిద్ధం కావాలి.

అందుకు ఏపూరి సోమన్న లాంటి కళాకారులు గజ్జ కట్టాలి... నేను రుమాలు చూడతా... ప్రజల్లోకి వెళదాం.

రేవంత్ రెడ్డి సర్కార్ మంచి చేస్తే మంచంట.. తప్పు చేస్తే తప్పని అంటా.తెలంగాణ వచ్చాక కూడా పేదలకు న్యాయం జరగలేదు.

తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేనోళ్లు, కాంగ్రెస్తో సంబంధం లేని వాళ్ళు... ఇవ్వాళ పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నారు.ఇట్లాంటి వాళ్ళు పెద్ద పెద్ద పదవుల్లో ఉంటే బాధ అనిపిస్తుంది.

రాష్ట్ర రాజకీయాలను మార్చే శక్తి, శాసించే శక్తి నాకుంది. నా నిజాయితీనే నా బలం. రానున్న కాలంలో నిజాయితీపరులు, యువకులు అసెంబ్లీలో అడుగు పెట్టాలి.

రాష్ట్ర రాజకీయాలు మార్పు దిశగా అడుగులు వేయాలి.

తెలంగాణ రాజకీయాలు కూడా తమిళనాడు తరహాలో మారనున్నాయి.

నా వెంట ప్రజలు ఉన్నారు. అవినీతి ఎమ్మెల్యేలు డిపాజిట్ రాని ఎమ్మెల్యేలు, పాచిపోయిన ఎమ్మెల్యేలు నాకు అవసరం లేదు.

ఒకసారి గెలవగానే డబ్బు, అధికారం, పదవిపై వ్యామోహం పెరుగుతుంది. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేస్తున్నారు.

నేను నామినేషన్లకు డబ్బులు ఇస్తే ఎంపీ, ఎమ్మెల్యేలు అయినోళ్లు ఉన్నారు.

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎంపీలను, ఎమ్మెల్యేలను గెలిపించిన. ఇప్పుడు వాళ్లను మనం పిలిస్తే వస్తారా... రారు. వాళ్ళు అధికారం ఎక్కడ ఉంటే అక్కడికే పోతారు.

కులం, మతం పేరు చెప్పుకొని పైకెదిగిన తర్వాత వసూలు రాజాలుగా మారిన వ్యక్తులను తరిమికొట్టాలి.

తప్పుడు పనులు చేస్తూ కులాన్ని వాడుకోవడం మంచిది కాదు.

ధర్మం, న్యాయం అన్ని కులాలకు ఒకటే ఉంటది.

ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అండగా ఉండాలి... కానీ అహంకారం పెంచుకోవద్దు.

పదవి అనేది బాధ్యత కానీ... కిరీటంగా భావించవద్దు.

ఇప్పుడున్న నాయకులు చాలామంది గెలిచే వరకు ఒక తీరుగా... గెలిచిన తెల్లారే మరో తీరుగా మారుతున్నారు.

అట్లాంటి వాళ్లకు తెల్లారేసరికి  పెద్దపెద్ద కార్లు ఎట్లా వస్తున్నాయి.

ఉన్నోడేమో 1000 రేట్లు పెరుగుతుండు... లేనోడు ఇంకా అక్కడే ఉంటుండు.

పైన ఉన్నోళ్లేమో లక్షల కోట్లు దోచుకుంటున్నారు.

పేదవానికి ఐదు లక్షల  ఇల్లు ఇవ్వడానికి 500 రూల్స్ పెడుతున్నారు.

సగం ఇల్లు కట్టుకున్నాక... ఆటో ఉందనో ట్రాక్టర్ ఉందనో బిల్లులు ఆపేస్తున్నారు.

దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేద్దాం.

అవసరం వచ్చినప్పుడు విద్యార్థుల కోసం, నిరుద్యోగుల కోసం, రైతుల కోసం, మహిళల కోసం, పోరాటం చేస్తా.

ఇన్నేళ్లు సహనంతో ఉన్న... ఇక పోరాటం చేయాల్సిన అవసరం ఉంది.

కళాకారులు చట్టసభల్లో అడుగు పెట్టాలి.  తెలంగాణ రాష్ట్రం రావడంలో వాళ్ళు కూడా చాలా కీలకం.

ఏపూరి సోమన్న ఏదో ఒక నియోజకవర్గ నుంచి చట్టసభల్లో అడుగుపెడతాడు. నేను మాటిస్తే వెనక్కి పోను.

# భారత్ లో పిట్ట కూయదు గుడి గంటలు మోగవు: పాకిస్థాన్ సంచలన వార్నింగ్

**పాకిస్తాన్ వెలుతురు ఆగస్టు 13:**



భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్ లోయలో పాకిస్థాన్ ఉగ్రమూకలు జరిపిన మారణహోమంలో భారత్ లోని 25 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. దాంతో పాకిస్థాన్ పై ప్రతీకారంతో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రమూకలను ఏరివేసింది. అంతేకాక పాకిస్థాన్ పై అనేక విధాలుగా ఆంక్షలు విధించింది. ఇరు దేశాల మధ్య ఉన్న సింధూ జలాల పంపిణీని నిలిపివేసింది.ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ హోంమంత్రి షేక్ రషీద్ అహ్మద్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ లోని ఓ బహిరంగ కార్యక్రమంలో ఉగ్రవాదులతో ఆయన వేదిక పంచుకున్నారు. లష్కరే తోయిబా అధినేత హఫీజ్ సయ్యద్ పై ప్రశంసల వర్షం కురిపించారు. తాను హఫీజ్ సయ్యద్ సేవకుడిని అని బహిరంగంగానే తెలిపారు. సయ్యద్ ఫోన్ నెంబర్ తన మొబైల్ లో ఉన్న కారణంగా తనను అమెరికా నుంచి బహిష్కరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనే భారత్ కు హెచ్చరికలు జారీ చేశారు. పాకిస్థాన్ వైపు చూస్తే భారత్ ను అల్లా నాశనం చేస్తాడని నోటికొచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.పాకిస్థాన్ మాజీ హోంమంత్రి షేక్ రషీద్ అహ్మద్ ఎల్ఈటీ ఉగ్రవాదులతో స్టేజీ పంచుకున్నారు. పాకిస్థాన్ మర్కాజీ ముస్లిం లీగ్(PMML), ఖలీద్ మసూద్ సంధూ, మరో ఉగ్రవాది క్వారీ మహమ్మద్ యాకూబ్ షేక్ లు ఉన్నారు. ఈ సమావేశంలో రషీద్ అహ్మద్ మాట్లాడుతూ.. తాను హఫీజ్ సయ్యద్ కు గులామ్ ను అని అన్నారు. హఫీజ్ సయ్యద్ ఫోన్ నెంబర్ తన మొబైల్ లో ఉన్న కారణంగా అమెరికా నుంచి తనను గెంటేశారని తెలిపారు. అంతేకాక భారత్ కు హెచ్చరికలు జారీ చేశారు.పాకిస్థాన్ వైపు చూస్తే భారత్ ను అల్లా నాశనం చేస్తాడని ప్రగల్భాలు పలికారు. భారత్ లో పక్షి ఎగరదు.. గుడిలో గంటలు మోగవు అని సంచలన వార్నింగ్ చేశారు. భారత్ లో యాంటీ పాకిస్థానీ కార్యకలాపాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాము పాకిస్థాన్ కు.. హఫీజ్ సయ్యద్ కు అండగా ఉన్నామని తేల్చి చెప్పారు. పాకిస్థాన్ మాజీ హోంమంత్రి రషీద్ సయ్యద్ 2020 నుంచి 2022 వరకు ప్రభుత్వంలో కొనసాగారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఈ ఇన్ సాన్ తో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. రషీద్ అహ్మద్.. భారత్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇది మొదటి సారే కాదు గతంలోనూ ఆయన ఇలాంటి వ్యాఖ్యలే చేశారు.

# హంసలను చూడాలనుకుందా? వాటిని గుంపులుగా ఒకేచోట చూడాలంటే ఇక్కడికి వెళ్లండి

**వెలుతురు హైదరాబాద్ ఆగష్టు 13, 2026:**

హంస పేరు వింటేనే ఏదో తెలియని అనుభూతి. వాటిని నిజంగా చూసినవారు మన చుట్టూ తక్కువమందే ఉంటారు. అందుకే ఎంతో మందికి హంసలు నిజమైన పక్షులా... లేక ఊహల్లోంచి పుట్టినవా అనే అనుమానం వస్తుంది. హంసలు నిజంగానే ఈ భూమ్మీద ఉన్నాయి.

### హంసలు ఉన్నాయా?

హంసలు పురాణాల్లో మాత్రమే కనిపించే కల్పిత పక్షులనే సందేహం ఎక్కువమందిలో ఉంటుంది. తెల్లటి రెక్కలు, పొడవాటి మెడ, నీటిపై నెమ్మదిగా తేలుతూ కనిపించే అందమైన హంసను నేరుగా చూడాలని ఎంతో మంది కోరుకుంటారు. హంసలు Cygnus అనే జాతికి చెందిన పెద్ద నీటి పక్షులు. ఇవి ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా ప్రాంతాల్లో వీటి జాతులు కనిపిస్తాయి. హంసలు శీతాకాలంలో వెచ్చని ప్రాంతాలకు వేల కిలోమీటర్లు వలస వెళ్తాయి. Whooper Swan, Tundra Swan, Mute Swan వంటి హంస జాతులు ఎక్కువగా ఉంటాయి. వీటిలో కొన్ని హంసలు జీవితాంతం ఒకే జోడీగా కలిసి ఉంటాయి. అందుకే ప్రేమకు గుర్తుగా రెండు హంసలను చూపిస్తూ ఉంటారు.

### ఇండియాలో హంసలు ఉన్నాయా?

మనదేశం హంసలకు నివాస ప్రాంతం కాదు. కానీ అరుదుగా కొన్ని హంసలు మన దేశానికి వలస వస్తూ ఉంటాయి. ఉదాహరణకు Whooper Swan భారతదేశంలో చాలా అరుదుగా కనిపించే పక్షిగా నమోదైంది. అలాగే Tundra Swan కూడా మన దేశంలో శీతాకాలంలో అరుదుగా కనిపించినట్టు చెబుతారు. అయితే ఇండియాలో హంసలను ఎప్పుడూ చూడలేమని కాదు.. కానీ చెరువులు, సరస్సుల్లో



ప్రతిరోజూ కనిపించే సాధారణ పక్షుల్లా హంసల మనదేశంలో కనిపించవు. చాలా అరుదుగా ఇండియాలో హంసలు కనిపిస్తాయి. హంసలను గుంపులుగా చూడాలంటే బ్రిటన్, జపాన్, నెదర్లాండ్స్ వంటి దేశాలకు వెళ్లాలి. అక్కడ కొన్ని సరస్సుల్లో వందలాది హంసలు ఈదుతూ, ఎగురుతూ అందంగా కనిపిస్తాయి.

### అవి హంసలు కావు

మన పురాణాలు, సాహిత్యంలో కనిపించే 'హంస' అనే భావనకు, నిజ జీవితంలో కనిపించే హంసలకు కొంత తేడా ఉంటుంది. భారతీయ సంస్కృతిలో హంసకు చాలా ప్రత్యేక స్థానం ఉంది. కానీ మన దేశంలో కనిపించే బార్–హెడ్డెడ్ గూస్ వంటి కొన్ని పెద్ద నీటి పక్షులను కూడా సాధారణంగా హంసలా భావిస్తుంటారు. నిజానికి అవి హంసలు కాదు, గూస్ జాతికి చెందినవి. ఈ బార్–హెడ్డెడ్ గూస్ మాత్రం ఇండియాలో చాలా ముఖ్యమైన వలస పక్షి. లడఖ్ నుంచి హిమాచల్ ప్రదేశ్, జమ్మూ ప్రాంతాల వరకు వీటి వలస మార్గాలను శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

- పైలాన్ నిర్మాణ పనులు, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా వెలుతురు ఆగస్టు 13:**

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లాలో ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని గురువారం  రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎనిముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క–సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రంనకు చేరుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పెద్ద ఎత్తున రహదారి పనులను చేపట్టడం జరుగుతుందని  పేర్కొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో  ఏర్పాటు చేసే సభలో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని



తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో  అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com